కేశవర్ధిని
మహాభృంగరాజ తైలము
పెంట్రుకలనురాలనీయదు
తలబాధలనునివారించును

Regd. No. M. 1118

ఆంధ్రపత్రిక

సంపుటం 47 నుంచి 312

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

రెడ్డి అండ్ కో
గోపాలపురం
కృష్ణ బోల్టి
సోడియం
శాస్త్రీయ
ఆయుర్వేద పేషధములు
→ కేటలాగు నిలవా ఉచితము

శుక్రవారం 17-2-1961 xxx THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయా పైసలు

మంత్రివర్గ రాజీనామా సమర్పణకు ఒరిస్సా ముఖ్యమంత్రి సంసిద్ధత

కాంగ్రెస్ అధ్యక్షుని సమాధానానికై నిరీక్షిస్తున్నట్లు మెహతాబ్ ప్రకటన

20 వ తేదీన పార్టీ సమావేశం ఏర్పాటు

[స్వకీయ విలేఖరి]

భువనేశ్వర్, ఫిబ్రవరి 17 : ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్ నేడిచ్చిన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవ రెడ్డికి ఈ నెల 18 వ తేదీన తాను వ్రాసిన లేఖలోని కొన్ని విషయాలమీద స్పష్టమైన ఆదేశాలు రానప్పుడు కాంగ్రెసు-గణతంత్ర పరిషత్తు మిశ్రమ మంత్రివర్గం రాజీనామాను సమర్పించగలనని తెలియజేశారు.

శ్రీ సంజీవ రెడ్డి ప్రస్తుతం కలకత్తాలో వున్నారు. బస్తీయులమంత్రి శ్రీ నీలమణి రౌతరాయ్ ద్వారా గత రాత్రి శ్రీ మహతాబ్ ఈ లేఖను శ్రీ సంజీవ రెడ్డికి పంపారు.

ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెసు కొత్త అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ విజయానందపట్నాయక్, ముఖ్యమంత్రి డాక్టర్ మెహతాబ్‌కు ఒక లేఖ వ్రాస్తూ ఒరిస్సా కాంగ్రెసు శాసనసభాపక్షంలోని మెజారిటీ సభ్యులు ఇప్పటి మిశ్రమమంత్రివర్గం వెంటనే రద్దు కావాలని కోరుతున్నట్లు తెలియజేశారు. దీనిమీద డాక్టర్ మెహతాబ్ కాంగ్రెసు అధ్యక్షునికి లేఖ వ్రాస్తూ కింద అంశాలమీద స్పష్టమైన ఆదేశాలను కోరారు :—

(1) మిశ్రమమంత్రివర్గం ఎప్పటికి రద్దు కావాలి (2) ఒరిస్సా గవర్నరు ప్రసంగానికి అభినందనలు తెలియజేస్తున్న తీర్మాన ప్రతిపాదన శాసనసభలో నేడు జరిగింది. దానిని ఆమోదించాలా లేదా (3) ఇప్పటి మంత్రివర్గం బడ్జెటును శాసనసభకు అందజేయాలా లేదా?

ఈ ప్రశ్నలకు సమాధానం కాంగ్రెసు అధ్యక్షుణుంచి రేపు తనకు రాగలదని డాక్టర్ మెహతాబ్ విశ్వసిస్తున్నారు. ఈలోగా కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో పాల్గొనడానికి నిర్ణయించుకున్న ఢిల్లీ ప్రయాణాన్ని డాక్టర్ మెహతాబ్ రద్దు చేసుకున్నారు.

ఫిబ్రవరి 18 లోగా కాంగ్రెసు అధ్యక్షుని సమాధానం రానప్పుడు ఆరోజు నే తన మంత్రివరం రాజీనామాను డాక్టర్ మెహతాబ్ గవర్నరుకు సమర్పిస్తారు. బడ్జెటు ఆమోదంకలకు మిశ్రమమంత్రి వర్గం వుండాలని కాంగ్రెసు అధ్యక్షులు ఆదేశిస్తే ఫిబ్రవరి 20 వ తేదీన జరిగే పార్టీ సమావేశంలో తాను పార్టీ నాయకుడుగా వుండడానికి పార్టీ తీర్మానాన్ని కోరదలుస్తున్నారు.

పార్టీ నాయకత్వానికి తాను సమర్పించిన రాజీనామాను గురించి ఈ నెల 20 వ తేదీ సమావేశంలో చర్చ జరగగలదనికూడా డా॥ మెహతాబ్ విలేఖరులకు చెప్పారు.

కాంగ్రెసు పార్టీలోని పరిణామాలను గురించి మిశ్రమ మంత్రివర్గంలో భాగస్వామిగావున్న గణతంత్ర పరిషత్తు ఎప్పుడూ పట్టించుకోవడంలేదు. దాని అధ్యక్షుడు శ్రీ నందకిశోర్ మిశ్రా నేడు విలేఖరులతో మాట్లాడుతూ ఈ పరిణామాల పరిశీలనకుగాను పరిషత్తుపార్టిని పిలవడానికి కార్యవర్గాన్ని సమావేశపరచడం లేదన్నారు.

అయితే ఆరికమంత్రిగావున్న గణతంత్ర పరిషత్తు సభ్యుడు శ్రీ ఆర్. ఎన్. సింగ్ దేవ్ తాను ఈ ఏడాది బడ్జెట్టును ప్రతిపాదించడమనేది (1) ఏకాభిప్రాయంమీద మిశ్రమ మంత్రివర్గం రద్దు చేయగలమని పూర్వం చేసిన ప్రకటనకు కట్టుబడి వుండెడంమీదను (2) మిశ్రమ మంత్రివర్గం రద్దు జరిగినవంటనే ఎన్నికలు జరగగలవేకాని మరొక మంత్రివర్గం ఏర్పడదనే హామీ ఇవ్వడంమీదను ఆధారపడి వుంటుందని తనకు లేఖ వ్రాసినట్లుగా ముఖ్యమంత్రి డా॥ మెహతాబ్ పత్రికా విలేఖరులకు చెప్పారు. కాంగ్రెసుపార్టికి శాసనసభలో మెజారిటీ లేదుకనక కేవలం కాంగ్రెసు మంత్రివర్గ నిర్మాణానికితాను అంగీకరించనికూడా ఆయన స్పష్టంచేశారు.

"చైనాతో సరిహద్దు చర్చలకు పాక్ హక్కు"

జబల్‌పూర్ కల్లోలాలకు లుమంబా హత్యకు తేడా ఏమిటని అయూబ్ ప్రశ్న

ఢక్కా, ఫిబ్రవరి 16 : చైనా-పాక్ సరిహద్దు నిర్ణయ సందర్భంగా తమకు చైనాతో చర్చలుజరిపే హక్కు ఉన్నదని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్ నేడిక్కడ పునరుద్ఘాటించారు.

నేటి మధ్యాహ్నం కరాచీనుండి ఢక్కాకు వచ్చిన వెంటనే పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్ విమానాశ్రయంలోని విలేఖరులతో ప్రసంగిస్తూ "చైనా సరిహద్దు నానుకొని ఉన్న ప్రాంతం చట్ట సమ్మతంగా పాకిస్తాన్ ఆక్రమణలో ఉంది. సరిహద్దు నిర్ణయించుమని అడగటానికి పాకిస్తానుకు సర్వహక్కులూ ఉన్నాయి" అని అన్నారు.

"స్వకీయాభిప్రాయాలు కలిగి ఉండటానికి శ్రీ నెహ్రూకు అన్ని హక్కులూ ఉన్నాయి. నూకూ మాస్వంతి అభిప్రాయాలు కలిగి ఉండే హక్కు ఉంది" అని శ్రీ అయూబ్ ఖాన్ అన్నారు.

పాక్ అధ్యక్షుడు తమ గౌరవార్థం ఇచ్చిన విందులో లుమంబా ప్రభృతుల హత్యకూ జబల్‌పూర్ సంఘటనలకూ సామ్యం కలదని అన్నారు.

"కాంగోవరకూ ఎందుకు మనకు దమ్మిపాన జరిగిన సంఘటనలను చూడండి. మధ్యప్రదేశ్ లో జరిగిన విషాద సంఘటనలను పరికించండి. అమాయక ప్రజలు తీవ్రంగా నాయపడుతున్నారు. హంతకులు తప్పుతున్నారు. ఈ విషయాలు ఎలా జరుగుతున్నాయో ఎవరికి తెలియవు. ఆ దేశంలో ఇలాంటి సంఘటనలు ఇకనాడూ, ఇకముందూ జరుగుతాయి. ఆ దేశంలో (భారతదేశంలో) 6 లేక 7 శాతంకల అల్పసంఖ్యాకవర్గం ఏమి చేయగలుగుతుంది.

రాజకీయంగా మనం స్వేచ్ఛాదేశంగా తీర్చిదిద్దుతూ మార్చివేశాం. ఆ కంగారూ చూసే వారందరి విషయమూ దాదాపు ముగిసినట్లే. వారింకను కొనాలో వారు తెలియదు. ఇలాంటి పరిస్థితులకు న్యాయం చేకూర్చాలంటే వారికి ఇంకా పాయికి దిగజార్చాలో నాకు తెలియదు" అని శ్రీ అయూబ్ ఖాన్ అన్నారు.

కటాంగా రాష్ట్రంలో జరిగిన శ్రీ లుమంబా ప్రభృతుల హత్యకు జబల్‌పూర్ సంఘటనలకూ సామ్యం కలదని అన్నారు.

"కటాంగా రాష్ట్రంలో జరిగిన శ్రీ లుమంబా ప్రభృతుల హత్యకు జబల్‌పూర్ సంఘటనలకూ సామ్యం కలదని అన్నారు.

"కాంగోవరకూ ఎందుకు మనకు దమ్మిపాన జరిగిన సంఘటనలను చూడండి. మధ్యప్రదేశ్ లో జరిగిన విషాద సంఘటనలను పరికించండి. అమాయక ప్రజలు తీవ్రంగా నాయపడుతున్నారు. హంతకులు తప్పుతున్నారు. ఈ విషయాలు ఎలా జరుగుతున్నాయో ఎవరికి తెలియవు. ఆ దేశంలో ఇలాంటి సంఘటనలు ఇకనాడూ, ఇకముందూ జరుగుతాయి. ఆ దేశంలో (భారతదేశంలో) 6 లేక 7 శాతంకల అల్పసంఖ్యాకవర్గం ఏమి చేయగలుగుతుంది.

రాజకీయంగా మనం స్వేచ్ఛాదేశంగా తీర్చిదిద్దుతూ మార్చివేశాం. ఆ కంగారూ చూసే వారందరి విషయమూ దాదాపు ముగిసినట్లే. వారింకను కొనాలో వారు తెలియదు. ఇలాంటి పరిస్థితులకు న్యాయం చేకూర్చాలంటే వారికి ఇంకా పాయికి దిగజార్చాలో నాకు తెలియదు" అని శ్రీ అయూబ్ ఖాన్ అన్నారు.



శ్రీ॥ శే॥ పేతిన సూరన్నగారు, సామర్లకోట

మా జనకులు చేతిన సూరన్నగారు 29-12-60 ఆదివారంనాడు స్వర్గస్థులైనారని తెలియచేయుటకు విచారిస్తున్నాము. డాక్టరు పేతిన వెంకట్రాజు డాక్టరు పేతిన వీర్రాజు.

వేలం ప్రకటన

ఇందువలన తెలియజేయడమేమనగా 1961 వ సం॥రము ఏప్రెల్ నెల 1 వ తేదీ మొదలు 1962 వ సం॥రము మార్చి 31 వ తేదీవరకు కూడిన ఒక సం॥రమునకు ముదినపల్లి పంచాయతీవారి ఆధీనములో నుండు, సంతలు, మార్కెట్లు, బస్ స్టాండ్లు, బండ్లపెట్లు మొదలగవాటిలో రుసుము వసూలుచేయు హక్కు పంచాయతీకార్యనిర్వాహకోద్యోగివల్ల నైనను వారిచే అధికారముపొందినవారివల్లనైనను 24-2-1961 వ తేదీ శుక్రవారము సా॥ 2 గం॥లకు పంచాయతీ ఆఫీసులో బహిరంగముగ వేలము వేయబడును. మిగతా విషయములు ఆఫీసు పని చేయు కాలములో వచ్చి తెలుసుకొనవచ్చును.

(సం) ఘన్. చిన్నప్ప,
కార్యనిర్వాహకోద్యోగి,
పంచాయతీఆఫీసు, మదనపల్లి. 9-2-61

అమెరికా సమాచార ఉద్యోగి రాక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15: భారతదేశంలో అమెరికా సమాచార శాఖ డైరెక్టరు ప్రధాన ప్రజాసంబంధాల ఉద్యోగి డాక్టరు కెనెత్ బన్స్ నిన్న ఇక్కడికి వచ్చారు.

డాక్టరు బన్స్ రాగానే సిబ్బంది నిమిత్తం కళాశాలలో ఉపన్యసించారు. వీరు అమెరికా సమాచారశాఖ గ్రంథాలయమును చూచి ఇవాళ రోటరీక్లబ్‌లో కూడా మాట్లాడుతున్నారు. ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి. పాయిని కలుసుకొని రేపు బయలుదేరి బెంగుళూరు వెడతారు.

ఏజంట్లు కావలెను

క్రమిపన్ పద్ధతిమీద మా [illegible] కార్పెట్లు, బెడ్ షీట్లకు ఏజంట్లు కావలెను
G. K. S. Handloom [illegible]
Bhavani. P.O. (Via) Erode. S.I.

వేలం నోటీసు

పంచాయతీ సమితి, నక్కపల్లి

1961-62 సం॥రము నక్కపల్లి పంచాయతీ సమితి యాజమాన్యముననగల నక్కపల్లి వారపు సంతలలో సుంకములు వసూలుచేసుకొను హక్కును తే॥ 1-3-61 దీన ఉ॥ 11 గం॥లకు బహిరంగముగా సదరు పంచాయతీ సమితి కార్యాలయములో వేలము వేయబడును. వేలములో పాల్గొనువారు ముందు గా రూ. 100/-లు ధరావతు చెల్లించవలెను. వేలము మరతులు, విధులు మొదలగు వివరములు పంచాయతీ సమితి కార్యాలయములో పని వేళలందు తెలుసుకొనవచ్చును.

ఎ. రామారావు.
బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు.
పంచాయతి సమితి, నక్కపల్లి.



పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన వర్ణనగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీగు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోని మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత కార్యము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధిని క్షేపములు, లాటరీ, అకస్మాద్రవ్యలాభము మొదలుగువానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-25 న.పై లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి.పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్ట గ్రహబాధలేవైనా వున్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపెట్ట పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothish (AP-3) JULLUNDUR CITY.

టెండరు నోటీసు

ఈ క్రింద కనుపరచినవాటికి విడి విడి టెండర్లు 28-2-61వ తేదీ సాయంత్రము 4-00 గంటల లోపలే యీ దిగువ సంతకము చేసినవారికి పంపుకొనవచ్చును. డిపాజిట్టు కట్టనివారి టెండర్లు, మరియు మీరికచ్చిన టెండర్లు ఆమోదింపబడవు. టెండరు కండీషనులు ఈ ఆఫీసుకు వ్రాసి తెలిసికొనవచ్చును.

	డిపాజిట్టు రూ. న.పై.
(1) కనుపు వగైరా తోలుటకు ఎద్దులు, డ్రైవర్లు బాడుగకు సప్లయి చేయుటకు ప్రతి యెద్దుకు మనిషికి.	50 - 00
(2) 1961-62 సం॥కు లైటింగు ఆర్టికల్సు సప్లయి చేయుటకు	20 - 00
(3) 1961-62 సం॥కు స్టేషనరీ సామానులు సప్లయి చేయుటకు	20 - 00
(4) 1961-62 సం॥కు యూనిఫారము, చెప్పులు వగైరా సప్లయి చేయుటకు...	20 - 00
(5) 1961-62 సం॥కు వీధి లాంద్రాలకు కిరసనాయిలు సప్లయి చేయుటకు...	20 - 00
(6) 40 క్యారుగేటెడ్ డస్టుబిన్లు,	50-00 డస్టుబిన్నుకు
12 మనుల టెంకాయ పరకలు సప్లయి చేయుటకు...	5-00 పరకలకు
(7) 1961-62 సం॥ సంతమార్కెట్టు వగైరా యేలములు ధర్మపరము పంచాయతి ఆఫీసులో 24-2-61 వ తేది సాయంత్రం 2-00 గంటలకు యేలము చేయబడును.	

ధర్మపరము పంచాయతి, తేది 12-2-1961. } (సం). కె. వీరారెడ్డి, బి. ఎ. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నెం. 9/CN/61

ఇంజనీర్-ఇన్-చీఫ్, దక్షిణ రైల్వే, ఎగ్మూరు, మద్రాసు-8, వారు యీ క్రింద వివరించిన పనులకు సీలువేసిన టెండర్లను 20-3-1961 తేదీ సోమవారం మ॥ 1 గం॥ వరకు అందునట్లు దాఖలు చేయగోరుచున్నారు.

పని పేరు	పనియొక్క సుమారు విలువ	ఎర్నెస్టు మొత్తం	టెండరు ఫారం ఖరీదు	పూర్తి చేయవలసిన కాలము
	రు.	రు.	రు.	
తూర్పుతీరమార్గములోని తిరువత్తియూరు - గుమ్మిడిపూండి మధ్యగల రైలు మార్గమును జంట మార్గము చేయుట. ఎన్నూరు వంతెన కట్టుట- 9/16-24 మైలువద్దగల నెం.44 వంతెనను 80 X 40'—0" గర్డరు వంతెనగా మార్చుట.	10,42,000	20,000	10	ఆరు నెలలు

పైన తెలిపిన విధముగా ధరావత్తు పొమ్మును ముందుగా చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, పార్కు టౌన్, మద్రాసు-3, వారికి 1961 మార్చి 16 వ తేదీ గురువారం మ॥ 12 గం॥లకు లేక అలోగా చెల్లించి, ఆ రశీదును టెండరుతో పాటు తప్పక జతపరిచి పంపవలెను.

టెండర్లు 1961 మార్చి 20వ తేదీ సోమవారం సా॥ 3 గం॥లకు తెరువబడును.

టెండరుతోపాటు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటును తప్పక జతపరిచి పంపవలెను. ఇదివరకే పంపియున్నచో, ఏ పనికై పంపబడినదియు రెఫరెన్సు నెంబరుతోటి స్పష్టముగా తెలుపవలెను.

టెండరు ఫారములు, ఇతర వివరములు కావలసినవారు ఒక్కొక్క సెట్టు టెండరుఫారమునకు రు. 10/- వంతున చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, పార్కు టౌన్, మద్రాసు-3, వారికి గాని లేదా దక్షిణ రైల్వేమీది మరే స్టేషను మాస్టరుకు గాని 1961 మార్చి 16 వ తేదీ గురువారం మ॥ 12 గం॥ల లోగా చెల్లించి, ఇంజనీర్-ఇన్-చీఫ్, దక్షిణ రైల్వే, ఎగ్మూరు, మద్రాసు-8, వారినుండి పొందవచ్చును.

ఎగ్మూరు, మద్రాసు-8. తేది 13-2-1961. } ఇంజనీర్-ఇన్-చీఫ్.

తెలంగాణం

రాయలసీమపోటీలలో చిత్తూరు జట్టుకు హాకీఛాంపియన్‌షిప్

శ్రీ కొప్పరపు సుబ్బయ్య స్మారక టూర్నమెంట్స్

పార్వతీపురం, ఫిబ్రవరి 16: శ్రీ కొప్పరపు సుబ్బయ్య స్మారక టూర్నమెంట్ సంఘం యిక్కడ నిర్వహించిన వివిధ పోటీలలో రాయలసీమలోని వివిధ ప్రాంతాలకు చెందిన అనేక జట్లు పాల్గొన్నాయి. హాకీలో చిత్తూరు పోలీసు జట్టు, బాదుమింటన్ ఫైనల్సులో 'మూర్తి సైన్స్' (కడప) జట్టు, డబుల్సులో 'నాయుడు డబుల్స్' జట్టు (కమలాపురం), వాలీబాల్‌లో 'రాజా సీట రాకెట్స్' జట్టు గెలుపొందాయి.

ఈ 12 సాయంత్రి జరిగిన బహుమతి ప్రదాన సభకు స్థానిక పురపాలక సంఘం కమిషనర్ శ్రీ యం. యస్. చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు. పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ సోమిశెట్టి చిన్న సుబ్బారాయుడు, ఆయా పోటీలలో గెలుపొందిన ఆటగాళ్ళకు, ద్వితీయస్థానంలో వచ్చినవారికి (రన్నర్సుకు) వేరు వేరు కప్పులు బహూకరించారు. టూర్నమెంటు సంఘం కార్యదర్శి శ్రీ కె. యస్. ప్రభాకర్ రావు కార్యదర్శి నివేదిక సమర్పిస్తూ సంఘం యొక్క ఆశయాలను వివరించి, యీ పోటీల నిర్వహణకు సహాయం చేసిన వారికందరికీ కృతజ్ఞత తెలియజేశారు.

పొదిలిలో విద్యార్థుల ఆటల పోటీలు

పొదిలి, ఫిబ్రవరి 10: కనిగిరి విద్యాజిల్లా అంతర్ ఉన్నత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల క్రీడోత్సవముల పొదిలి (నెల్లూరుజిల్లా) స్థానిక వరిష్ఠ్ ఉన్నత పాటశాల ఆవరణమునందు జరిగినవి. కనిగిరి జిల్లా జోనల్ స్పోర్ట్సును, జిల్లాయందలి అన్ని ఉన్నత పాటశాలల విద్యార్థినీ, విద్యార్థులకు ఆటల పోటీలు సాంస్కృతిక, వైజ్ఞానిక కోత్సవములు జరిగినవి.

జోనల్ స్పోర్ట్సును నువిశాలమైన ఆస్ట్రేగొండునందు బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ నరేంద్రనాథ్ ప్రారంభించారు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ రాజేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. స్థానిక ఉన్నత పాటశాల ప్రధానోపాధ్యాయుడు స్వాగతోపన్యాసము చేసిరి. శ్రీ నరేంద్రనాథ్ జాతీయ పతాకమును ఆవిష్కరించిరి. విద్యార్థుల కవాతు వందనమును శ్రీ నరేంద్రనాథ్, శ్రీ రాజేశ్వరరావు స్వీకరించిరి. శ్రీ మాకినేని వరసింహరావు వందన సమర్పణతో సభ ముగిసినది. మూడు రోజులు జోనల్ స్పోర్ట్సు జయప్రదముగా ముగిసినవి.

తర్వాత సెంట్రల్ స్పోర్ట్సు జరిగినవి. జిల్లాయందలి అన్ని ఉన్నత పాటశాలల విద్యార్థినీ విద్యార్థులు, క్రీడోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, నగర ప్రముఖులు చేరి శోభాయమానముగ అలంకరింపబడిన అటన్థమును కన్నుల విందొనర్చిరి. సెంట్రల్ స్పోర్ట్సును జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ వై. కృష్ణమూర్తి ప్రారంభించిరి. శ్రీ అంబాశంకరయ్య సభకు అధ్యక్షత వహించిరి. శ్రీ కృష్ణమూర్తి జాతీయ పతాకమును ఆవిష్కరించిరి. విద్యార్థు లొనంగిన కవాతు వందనమును శ్రీ కృష్ణమూర్తి స్వీకరించిరి. అన్ని పాటశాలల వారికి వైజ్ఞానిక, సాంస్కృతికోత్సవ పోటీలు వైభవముగా జరిగినవి.

ఆ పిమ్మట బహిరంగ సభ జరిగినది. స్థానిక ఉన్నత పాటశాల ప్రధానోపాధ్యాయులు స్వాగతోపన్యాసం చేశారు. వరిష్ఠ్ అధ్యక్షులు, శాసనసభ సభ్యులు శ్రీ చెందు రామానాయుడు అధ్యక్షపీఠము నలంకరించిరి. అధ్యక్షులు ఉపన్యసిస్తూ, ఉపాధ్యాయులుదేశమునకుమూలస్తంభములవంటివారనియు, నేటి బాల బాలికలను భావి పౌరులుగా తర్ఫీదు చేయవలసిన బాధ్యత వారిపై నున్నదనియు, అందువల్ల ఉపాధ్యాయులందలు ఆదర్శప్రాయులై తమ బాధ్యతల చక్కగా నెరవేర్చవలసినదనియు విజ్ఞప్తి చేసినారు. ప్రభుత్వము క్రీడోత్సవములు ప్రోత్సహించుచున్నదనియు, వీటివల్ల బాల బాలికలు శారీరక మానసికాభివృద్ధి పొందుట కవకాశము గలుగుననియు తెలియజేశారు. పిమ్మట శ్రీ కాశిరెడ్డి, శ్రీ అంబాశంకరయ్య, శ్రీ కృష్ణమూర్తి, శ్రీ సుబ్బరామయ్య ఉపన్యసించిరి. గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు శ్రీ కాశిరెడ్డి బహుమతి ప్రదానము చేసిరి. ప్రధానోపాధ్యాయిని వందన సమర్పణతో సభ ముగిసినది.

ఈ క్రీడోత్సవములన్నియు ఆహ్వాన సంఘాధ్యక్షులైన శ్రీ రాజేశ్వరరావుగారి అధ్వర్యు, పర్యవేక్షణలక్రింద జయప్రదముగా జరిగినవి.

సీనియర్‌ల ఛాంపియన్‌షిప్‌ను శ్రీ ఎమ్. శుభం గెలుచుకొన్నారు. శ్రీ ఎస్. నరసింహారావు ద్వితీయ స్థానం వహించారు.

బాలికలలో వీ. ఉన్నీని, జె. అన్నపూర్ణ ప్రథమ, ద్వితీయ స్థానాలు వహించారు.

శ్రీముదిగంటి జగన్నశాస్త్రి

తణుకులో సన్మానసభ

శ్రీ అల్లూరి జోహారు

తణుకు, ఫిబ్రవరి 14: ప్రముఖ రచయిత, దేశభక్తుడు శ్రీ ముదిగంటి జగన్నశాస్త్రికి 64 వ జన్మ దినోత్సవం ఇక్కడ జరిగింది. ఈ సందర్భంలో వారికి సన్మానం కూడా చేశారు. ఈ సభకు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అధ్యక్షత వహించారు.

మేళతాళాలతో శ్రీ శాస్త్రి దంపతులను వూరేగించి తీసుకొనివచ్చి, అహ్వానసంఘాధ్యక్షులు శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ రు. 2000 లూ, మండల కాంగ్రెస్ తరఫున శ్రీ తోట సుబ్బారావు, నన్నయపీఠం తరఫున శ్రీ పోతాప్రగడ శ్రీరామార్థావు, స్త్రీ సమాజం తరఫున శ్రీమతి దేవులపల్లి సత్యవతమ్మ, తదితర సంస్థలతరఫున శ్రీయుతు కలిదిండి సత్యనారాయణరాజు, యల్. యస్. ప్రకాశరావు, బాదాని అప్పారావు, వెక్కంటి వెంకట్రామయ్య సన్మానపత్రాలు, మూతవప్పాలు సమర్పించారు.

శ్రీ జగ్గన్నశాస్త్రికి శ్రీ యుతులు అల్లూరి సత్యనారాయణరాజు రు. 116, చెరకు ఉత్పత్తిదారులు రు. 116 ఆపారలంకరం తాలూకా కాంగ్రెస్ కార్యకర్తల తరఫున శ్రీ గెడా రఘునాయకులు రు. 116 కేంద్ర పారిశ్రమికశాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి రు. 58—(పరోక్షంగా) సమర్పించారు.

శ్రీయుతులు చెరకువాడ నరసింహం పంతులు, చెన్నుపోట్ల, భామమూర్తి, తేతలి రామచంద్రరావు, మల్లిన శేషగిరిరావు, శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ ప్రసంగించారు. శ్రీ నిడదవోలు మృత్యుంజయరావు చందనతాంబూలాలు శ్రీ జగ్గన్నశాస్త్రికి సమర్పించారు. మంత్రి శ్రీ సత్యనారాయణరాజు, కొప్పలి గోపాలరావు, జగ్గన్న శాస్త్రుల చిత్రపటాలకు పూమాలలు సమర్పించారు. శాస్త్రిగారి సమాధాన అనంతరం సభ ముగిసింది. (స్వ. వి.)

చిత్తూరులో కుష్ఠురోగ నివారణోత్సవం

చిత్తూరు, ఫిబ్రవరి 10: ప్రభుత్వ ఆదేశప్రకారం కుష్ఠురోగ నివారణోత్సవ సభను స్థానిక కస్తూరీబా మున్సిపల్ గరల్స్ హైస్కూలులో పురపాలకసంఘం కమీషనరు ఏర్పాటు చేశారు. సభకు డాక్టరు ఎం. ఎస్. సుభాన్ అధ్యక్షతి వహించారు.

మైసూర్‌లో ప్రభుత్వోద్యోగి కనీసవేతనం 60 రూపాయలు

160 వేలమంది జీతాలు హెచ్చింపు:

జీతం రు 300 మించితే కరువుభత్యం రద్దు

బెంగుళూరు, ఫిబ్రవరి 15: దాదాపు 160 వేలమంది రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు వేతన ప్రమాణాలను 1961 జనవరి 1 నుంచి పునర్నిర్ణయించటాన్ని బట్టి వారికి హెచ్చుజీతాలు లభిస్తాయి.

ఈ జీతాల హెచ్చింపు మూలంగా మైసూర్ ప్రభుత్వానికి ఏటా రు 450 లక్షలు అదనంగా ఖర్చు అవుతుంది.

రాష్ట్ర వేతన నిర్ణాయక సంఘం సిఫార్సులను గత మూడు రోజులుగా పరిశీలిస్తున్న రాష్ట్ర మంత్రివర్గం నేడు తుదినిర్ణయం చేసింది.

ఈ నూతన వేతన ప్రమాణాల కింద కరువుభత్యంలో పెద్దమొత్తం అసలుజీతంలోకలిసిపోతుంది. ప్రస్తుతం రు 80 (25-జీతం 25 భత్యం) ఉన్న కనీస వేతనాన్ని రు 60 కి (60 జీతము 10 కరువుభత్యము) పెంచటం జరిగింది.

నెలకు రు 150 వరకు జీతాలు తీసుకుంటున్న ఉద్యోగులకు రు 10, రు 150-రు 300 మధ్య ఉద్యోగులకు రు 20 కరువుభత్యం చెల్లిస్తారు. రు 300 కు పైన జీతం వచ్చేవారికి కరువుభత్యం ఉండదు.

బెంగుళూరు నగరంలో నెలజీతం రు 150 వరకు ఉన్న వారికి రు 8 చొప్పున, రు 150-రు 300 మధ్య వారికి రు 10 చొప్పున పరిహార భత్యం చెల్లిస్తారు. లక్షకుమించి జనాభా ఉన్న యితర పట్టణాలలో యీ భత్యం వరుసగా రు 5, రు 7 ఉంటుంది.

1949 లోను, తిరిగి 1957 లోను జీతాలు సవరించినప్పుడు మొదటా (బెయిలేజి) యిచ్చి ఉన్నంగుపల్ల యిప్పుడు మళ్ళీ అలాంటి మొదటా యివ్వరు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు యీ సాయంత్రం విలేఖరులతో మాటలాడుతూ వేతన సంఘం సిఫార్సులను కొన్ని సవరణలతో ప్రభుత్వం ఆమోదించినట్లు తెలియజేశారు.

ఈ నిర్ణయాన్ని తీసుకోవటంలో కేంద్ర వేతన సంఘం సిఫార్సులను, మదరాసు వేతన సంఘం సిఫార్సులను స్థూలంగా దృష్టిలో పెట్టుకొని వ్యవహరించినట్లు ఆయన చెప్పారు. మద్రాసు ప్రభుత్వం నిర్ణయించిన వేతన ప్రమాణాల కంటె తక్కువ యింకొ బాగున్నాయని యన్నారు.

14 సమితుల ఏర్పాటు

కొచ్చిన్, ఫిబ్రవరి 14: నేపాల్ చక్రవర్తి, శ్రీ మహేంద్ర ప్రభుత్వం నేడు 14 నిరోధక సమితుల ఏర్పాటును వెల్లడిచేసింది. రక్షణ, పోలీసు, న్యాయశాఖల ప్రతినిధులు, తొలగింపబడ్డ నేపాల్ కాంగ్రెసు ప్రభుత్వానికి ప్రతికూలంగా, చక్రవర్తికి సంపూర్ణ సహకార సానుభూతులు అందిస్తే మాజీ మధ్యంతరేణి రాజకీయ పేత్తిలు ఇందులో సభ్యులు.

ఈ సమితుల ఛైర్మన్లలో కొందరు క్రిందటి ఎన్నికలకు అభ్యర్థులుగా నిలబడిన వారు. కొంతమంది వారి పక్షాలనుండి వేరైపోయారు. వారిలో చాలామంది ఎన్నికలలో ఓడిపోయారు. కొద్దిమంది మాత్రం మాజీ ప్రభుత్వంలోని సభ్యులు.

ఈ 14 సమితులకు, సాంఘిక, పరిపాలనా రంగాలలో సంఘ విద్రోహ చర్యలు తదితర అవగోధాలపై అంతు విధించటానికి ప్రత్యేక అధికారాలు యివ్వబడ్డాయి.

మార్కెట్ ధరలు

హైదరాబాద్

హైదరాబాద్, ఫిబ్రవరి 16: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజి, హైదరాబాదు.

1 నన్నబియ్యం	65/75
2 దొడ్డుబియ్యం	52/53
3 అక్కులు బియ్యం	57/60
4 నంబరు 19 బియ్యం	54/56
5 గొట్టిబియ్యం	48/50
6 నెం. 24 బియ్యం	65/67
7 ఎస్. కె. కే. బియ్యం	61/65
8 కుసుమ బియ్యం	55/59
9 కె 12 బియ్యం	60/61
10 ఫిల్లీభోగాలుబియ్యం	60/61
11 తెల్ల జొన్నలు	37.50
12 దాష్టి జొన్నలు	28/32.50
13 పచ్చ జొన్నలు	31/32
14 వనువు	85/90
15 కందులు	39/40,50
16 ఎర్ర కందులు	32/33.50
17 పెసలు	52/52.50
18 మినుములు	53/54
19 లంకలు	
20 శనగలు	44.25/45
21 ఉలవులు	30.50/32
22 జొన్నము	28/52
23 మిర్చి	110/140
24 చింతపండు	60/70
25 ఉల్లిగడ్డ	14/18
26 గోధుమలు	58.50/65
27 ఎర్ర గోధుమలు	52/54.50
28 కుక్క గోధుమలు	68/72
29 కుసుమలు	52/53.50
30 పువ్వులు	125/143
31 ఇలాతి వలుకు చిన్నవి	75/81
32 ఇలాతి వప్పు పెద్దది	104/105
33 ఆముదాలు	62/63.75
34 వత్తిగింజలు	33.75/34
35 మానె	19.60
36 పెద్ద కందివప్పు	54/56
37 చిన్న కందివప్పు	48/50
38 మినప్పప్పు	69/71
39 పెసరవప్పు	66/68
40 శనగ వప్పు	55/57
41 నీవ శనగవప్పు	49/50
42 లంక వప్పు	32/36
43 ధనియాలు	72/85
44 ఇలాతికాయ	58/64

బంగారు మార్కెట్

హైదరాబాద్, ఫిబ్రవరి 14: నుముద్రాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం వర్తకులు, పీడ్డి యాంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నెంబరు 4890.

1. బంగారం	141.00
2. ఆశోక నీవులు	141.25
3. నవరను	92.00
4. వెండి 100 తులాలు	244.00
5. „ చిల్లర తులం	2.47

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, ఫిబ్రవరి 15:

మార్చి వాయిదా ధరలు ఈవేళ ఇలా వున్నవి.	
ప్రారంభం ధర	32.38
ముగింపు ధర	32.40

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 16:

వెండి రెడి	రు. 208—30
బంగారం రెడి	రు. 122—30
నవరన్	రు. 93—75

మద్రాసు

మద్రాసు, ఫిబ్రవరి 16:

నవరను (8 గ్రాములు)	రు. 95.00
మైసూరు బంగారం (10 గ్రాములు)	రు. 124.30
మూసా బంగారం 10 గ్రాములు	రు. 121-50
వెండి దిమ్మెలు రెడి (1 కిలోగ్రాము)	రు. 211-00
వెండి చిల్లర ధర (10 గ్రాములు)	రు. 2.20

వేరుశనగ నూనె

(226.66 కిలోగ్రాము)

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్ పెల్లర్ 3 యస్. యస్. ఎ. రెడి	రు. 452

ఆముదం

(226.80 కిలోగ్రాము)

తిరువత్తూరు	రు 350

వేరుశనగపప్పు

(80 కిలోగ్రాము)

మొదటి రకం ఎండాకాలపు కోరమాండల్ పంట	77.25/77-50
వేరుశనగకాయలు (16.5 కిలోగ్రాము)	75/75.25
క్విలన్ యం. యస్.	రు. 43—75
ఆరోన్	రు. 45—25
రాజా	రు. 43—25
మిరపకాయలు (1 కిలోగ్రాము)	రు. 2—10

బందరు

దివి తాలూకా మోదుమూడి పంచాయతీ రామచంద్రపురంలో కృష్ణాజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ వై. శివరామప్రసాద్ యం. యల్. యే. గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ మండలి వేంకటస్వామి ప్రసంగించారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు - ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7. ఆంగ్లంలో వార్తలు - ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9]

శనివారం, ఫిబ్రవరి 18

హైదరాబాద్ ఎ

405.4 మీటర్లు

ఉ. 6—30 కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని, 7—15 విజయవాడవలె, 7—45 సంగీత శిక్షణ, 8—15 హిం. వా. 8—30 బృందగానం.

మ. 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 విజయవాడనుండి రిలే, 1—30 లలిత సంగీతం: వై. శారదాదేవి, 2—00 తుమ్రీ, దాద్రా, 2—10 ఉ. వా. 2—20 శాస్త్రీయ సంగీతం, 2—30 వాతావరణ సూచన, 3—45 బాలానందం.

సా. 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా. 6—15 నగరవాణి: సీరియల్ నాటిక, 7—15 ఘజల్, 7—30 విజయవాడనుండి రిలే, 7—40 ఉర్దూ ప్రసంగం, 7—50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—00 ఆంగ్ల ప్రసంగం, 8—10 విరామ సంగీతం, 8—15 జె. ఎమ్. డామింగ్: వయోలిన్, 8—30 ఢిల్లీనుండి రిలే, 8—40 విరామ సంగీతం, 8—45 ఆంగ్ల ప్రసంగం, 9—15 ఉ. వా. 9—30 ఢిల్లీనుండి రిలే, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ బి

49.02 మీటర్లు

ఉ. 6—30 ఎ వలె.

30.86 మీటర్లు

మ. 12—30 ఎ వలె, 2—10 వయోలిన్: నిలయ విద్యాంసుడు, 2—20 ఎ వలె, 2—30 వాతావరణ సూచన, 3—45 ఎ వలె.

60.12 మీటర్లు

సా. 6—00 ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 ఎ వలె, 7—40 ప్రాచేశక్ సంగీతం, 7—50 ఎ వలె, 9—15 విద్యాసంతులు నాటిక, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు

ఉ 6—30 వాదేశం (పైడిపాట) దేశభక్తి గేయం, 6—40 భక్తిరంజని, 7—15 పారిత్యాగ శంకరరావు నరసింహశాస్త్రి, 7—45 సంగీత శిక్షణ, 8—15 హిం. వా.

మ. 12—30 హైదరాబాద్‌నుండి రిలే, 1—00 వనితావాణి, 1—30 లలిత సంగీతం, 2—00 బొమ్మరిల్లు, 3—00 వాతావరణ సూచన.

సా. 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా. 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 భారత శిల్పి, 7—40 ఫిల్మ్ సంగీతం, 8—00 హరిత్యాగ శంకరరామనరసింహశాస్త్రి, 8—30 ఢిల్లీనుండి రిలే, 8—40 లలిత సంగీతం, 9—15 హైదరాబాద్‌నుండి రిలే, 9—30 ఢిల్లీనుండి రిలే, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ ఎ

416.7 మీటర్లు

ఉ. 6—55 మంగళగానం, 7—00 తుదిప్పాడల్‌గల్, 7—10 నేటి కార్యక్రమ వివరణ (తమిళము) 7—15 త. వా. 7—30 వాద్య మాధురి, 7—45 రేడియో సెయిదిమలర్, 8—00 మధురగీతం.

మ. 1—00 పిల్లలక కార్యక్రమమం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా. 1—50 గీతమంజరి, 2—00 త. వా. 2—10 వీణ, గోటువాద్యం: నిలయ విద్వాంసులు, 2—30 సంగీతగోష్ఠి, 3—00 వాతావరణ సూచన.

సా. 5—30 పి. ఎస్. నాగమణిబాయ్, 6—05 ప్రాంతీయ సెయిదిగల్, 6—15 తిరుచ్చినుండి రిలే, 7—15 త. వా. 7—30 ఎస్. లలిత 8—00 ఎ. ముత్తయ్య: వీణ, 8—30 ఢిల్లీనుండి రిలే, 8—40 వాద్య సంగీతం, 8—45 వాద్యగోష్ఠి, 9—00 సంగీతామృతం, 9—15 మధుర సంగీతం, 9—30 ఢిల్లీనుండి రిలే, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ బి

211.3 మీటర్లు

ఉ. 6—55 ఎ వలె, 7—15 సుప్రభాతం: సంస్కృత కార్యక్రమము, 7—30 ఎ వలె, 7—45 ఎ వలె,

మ. 1—00 కదంబం, 1—40 గీత మంజరి, 2—00 మధురగీతం, 2—10 ముత్తుక్కువియల్, పిల్లల కార్యక్రమం (తమిళము)

సా. 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు (ఆంగ్లము) 6—05 ఎ వలె, 6—15 కార్యక్రమ వివరణ (తమిళము) 6—20 సాత్తూర్ టి. ఎస్. శంకరన్, 7—15 సంగీతమాల, 7—30 తురుచ్చివలె, 8—00 వరమహంస రూపకము (తమిళము), 8—30 పోలంగ ఎ. కె. సాంబశివన్, 9—15 ఆంగ్ల ప్రసంగం, 9—25 వాద్య సంగీతం, 9—30 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

ఆకాశవాణి వాద్యబృందం

విజయవాడలో ప్రదర్శనలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 13: శాస్త్ర

అరకులోయ శీఘ్ర అభివృద్ధి ఆవశ్యకత

ఇంతవరకు జరిగిన కృషి సమీక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 15: అరకులోయ అభివృద్ధికి ప్రభుత్వం కొత్తగా చర్యలు తీసుకొంటేనే తప్ప అభివృద్ధి కృషి బాగా మందగించగలదు. అభివృద్ధికి ఎంతో ఆస్కారం కల అరకులోయనుంచి మలేరియాను పూర్తిగా నిర్మూలించడానికి భారతప్రభుత్వం వరించ త్వరితగతిని చర్య తీసుకోవాలి.

అన్నిదిక్కులా కొండలువున్న అరకులోయ తొమ్మిదిమైళ్ళ పొడవు, రెండుమైళ్ళ వెడల్పు వున్న "ఇగుకు" ప్రాంతం.

శృంగవరపు కోటను, జయపూర్ నుకలిపే రోడ్డు కిరువైపులా 20 గ్రామాలు ఉన్నవి. సముద్రమట్టానికి దాదాపు 3080 అడుగుల ఎత్తులో ఆ ప్రదేశం ఉంది.

యుద్ధకాలంలో వైమానికి ఉపయోగించేనిమిత్తం బంగాళీయులు కూరగాయలు పండించేందుకు అప్పటి ప్రభుత్వ సలహాదారు శ్రీ ఎస్. వి. రామమూర్తి "అరకులోయ అభివృద్ధిపథకం" మంజూరు చేశారు.

యుద్ధానంతరం ఏజెన్సీ అభివృద్ధిపథకంగా దానిని మార్చారు. మలేరియా నిర్మూలన, వ్యవసాయాభివృద్ధి, కొండజాతుల ఆర్థికపరిస్థితుల అభివృద్ధి ఈ పథకం లక్ష్యాలై వున్నవి.

మలేరియా నిర్మూలనం

ఇప్పుడు అరకులోయలో భారత ప్రభుత్వపు ప్రత్యేక బృందమొకటి మలేరియా నిర్మూలన కార్యక్రమం నిర్వహిస్తున్నది. ఒక్క లోయలోనే కాక ఇతరప్రాంతాలలోకూడా ఇది పనిచేస్తున్నది.

ఈ జట్టు విశాఖ జిల్లాలోని 2069 చదరపుమైళ్ళ ప్రాంతంలో పనిచేస్తున్నది. మొత్తం 2594 గ్రామాలు దీని పర్యవేక్షణలో వున్నవి వాటిలో 1,95,088 మంది ప్రజలు నివసిస్తున్నారు. అక్కడ క్రిమిసంహారకృషిలో భాగమైన స్ప్రేయింగ్ కొంచెం హెచ్చు చెయ్యవలసిన అవసరత కలదు.

జాతీయవిస్తరణ పథకం

అరకు జాతీయవిస్తరణభాగం సర్వార్థ సాధక ప్రాజెక్టుగా 1956 ఏప్రిల్ నుంచి పనిచేస్తున్నది.

ఆ ప్రాంతంలో నివసిస్తున్న కొండజాతులవారి ముఖ్యవృత్తి వ్యవసాయం. 2,25 ఎకరం మొత్తంలో ఆటవిక ప్రదేశం 1,09,491. ఇందులో పొగలాయకు లీళ్ళు 15,806 ఎకరాలు. మాగాణి ప్రాంతంలో వరి పండించబడుతుంది. జొన్నపంట కూడా ఎక్కువగానే పండించబడుతుంది.

ఏజన్సీ ప్రాంతంలో పంటలకు జలదారాలు లేవు. వ్యవసాయానికి వర్షపు నీటిపైనే ఆధారపడాలి. చిన్న చిన్న గుంటలు, కొండవాగులు - వీటినుంచి నీరుతెచ్చుకొని అక్కడక్కడ వ్యవసాయం సాగిస్తూవున్నారు. నీటి సదుపాయం అస్తవ్యస్తంగా వున్నందున పంటలు సాధారణంగా అనుకొన్నట్లు పుండవు.

3,96,400 రూపాయలు వ్యయపరచి 44 వ్యవసాయపథకాలు తయారు చేశారు. వాటిలో 22 అమలులోకి వచ్చినవి కూడా. తక్కినవాటి అమలు 1961 మార్చికి పూర్తి అవుతుంది. అప్పటికి 2048 ఎకరాలు వ్యవసాయ యోగ్యం కాగలవు.

వ్యాధులు

ఈ ప్రాంతంలో మలేరియా, క్రిములవల్ల జ్వరాలు, అతిసారం, టైఫాయిడ్ తరచు వ్యాపిస్తూవుంటవి. సంవత్సరంలో ఆరుగాలలు విపరీతమైన చలి కొట్టి ఆందువల్ల వేరే జ్వరాలువస్తూ వుంటవి.

వీటికి తగ్గట్టు శుద్ధజలం లభించదు. కొండవాగులు, సెలయేరులు - ఇవే మంచినీటికి ఆధారం. సంచార వైద్యబృందం పనిచేస్తున్నా వైద్యసహాయానికి ఇంకా ఎంతో కృషి జరగవలసి వున్నది.

కుటుంబ నియంత్రణం

ఈ ప్రాంతంలో కూడా కుటుంబ నియంత్రణ ప్రచారం జరగడం మరొక విశేషం. కొండజాతులకు గర్భనిరోధ పరికరాలను సప్లయి చేస్తున్నాడు. 15 ఆపరేషన్లు కూడా జరిగినవి. ఏజెన్సీ ప్రాంతంలో ఇట్టివి జరగడం గొప్ప విశేషమని వైద్యశాఖవారు అంటున్నారు.

కాంగోలోని గిజెంగా ప్రభుత్వం

అరబ్ రిపబ్లిక్ గుర్తింపు

కైరో, ఫిబ్రవరి 14: సంయుక్త అరబ్ రిపబ్లిక్ కాంగో రిపబ్లిక్‌తో ఏర్పడిన అంటోని గిజెంగా ప్రభుత్వాన్ని శాస్త్రబద్ధమైన జాతీయ ప్రభుత్వంగా గుర్తిస్తామని ప్రకటించింది. దీనిని కైరో రేడియో ప్రసారం చేసింది.

కాంగోలోని తూర్పు రాష్ట్రమైన స్టాన్లీవిల్లీ ప్రభుత్వానికి శ్రీ గిజెంగా నాయకుడు శ్రీ పాట్రిస్ లుమంబాను బలపరచేవారిలో వొకడు.

చైనా-బర్మా సరిహద్దు ఒప్పందం

పటంలో కొన్నితప్పులు: నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: చైనా బర్మా సరిహద్దు ఒప్పందానికి జోడించిన ప్రాదేశిక పటంలో భారత, చైనా, బర్మాల, సరిహద్దుల కూడలివిషయంలోగల తప్పు వర్ణనలను భారతదేశం గుర్తించదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో చెప్పారు. ఈ కూడలిస్థానం భారత ప్రాదేశిక సార్వభౌమతకు భంగకరమైనదని తెలిపారు.

శ్రీమతి సుషీలా అహమ్మద్ ప్రశ్నకు సమాధానమిస్తూ చైనా, బర్మా, ప్రభుత్వాలకు భారతప్రభుత్వం గత డిసెంబరులో వేర్వేరు లేఖలు పంపిందని, అందులో సంప్రదాయమైన సరిహద్దు "తలేర్"కనుమనద్ద ఒక రేఖ గుండా పోతుందని దిఘూకనుమ వద్దనుంచి కాదని స్పష్టంచేశామని వివరించారు.

సింధులోయ అభివృద్ధి నిధి

భారత్‌చే మొదటి వాయిదా చెల్లింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: 1960 సింధుజలాల ఒడంబడిక రీత్యా నూత్రాన్ని అనుసరించి భారత ప్రభుత్వము పాకిస్థాన్‌లోని పునర్నిర్మాణ, అభివృద్ధిఅంతర్జాతీయ బ్యాంకుకు 6206000 పౌండ్లస్టర్లింగులను మొదటి వాయిదాగా చెల్లించినట్లు ఒక అధికార ప్రకటన వెలువడింది. ఈ మొత్తాన్ని ఈబ్యాంకు నిర్వహిస్తున్న సింధునది పరీవాహక ప్రదేశ అభివృద్ధి నిధికి జమ కడతారు.

రెండు ముక్కలై రష్యన్ స్పుట్నిక్ భూప్రదక్షిణం

వాషింగ్టన్, ఫిబ్రవరి 15: సోవియట్ రష్యా వీనస్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రయోగించే సందర్భంగా ఉపయోగించిన స్పుట్నిక్ రెండు ముక్కలయి భూమి చుట్టూ పరిభ్రమిస్తున్నదని అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రకటించింది. ఇందులో ఒక ఖండం భూమికి 201.5 మైళ్ళు - 123 మైళ్ళ మధ్య పరిధిలోనూ, రెండవ ఖండం భూమికి 186-124 మైళ్ళ పరిధిలోనూ పరిభ్రమిస్తున్నట్లు ఈ సంస్థ గత రాత్రి ప్రకటించింది.

సాంఘిక సంక్షేమ దినోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 15: సాంఘిక సంక్షేమ దినోత్సవాన్ని సాంఘిక కార్యక్రమాల భారతీయ సమితివారు 20 న తేదీన జరుపుతారు. మంత్రిణి శ్రీమతి మనూబాయి జేగం ప్రధానఅతిథిగా వుంటారు.

తెలంగాణా అభివృద్ధి

అధికారప్రకటన తృప్తికల్గించేదిగా లేదని శ్రీ అచ్యుతరెడ్డి విమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 16: తెలంగాణా అభివృద్ధిపైన ప్రభుత్వం ఇటీవల చేసిన అధికారప్రకటన తెలంగాణా ప్రజలను నమ్మించలేదని తెలంగాణా ప్రాంతీయసంఘం అధ్యక్షులు శ్రీ కె. అచ్యుతరెడ్డి నిన్నపాయంత్రం ఇక్కడ అన్నారు.

శ్రీ రెడ్డి ఇంతకుపూర్వం తెలంగాణా ప్రజల అవసరాలను ప్రభుత్వం సరిగా చూపటంలేదని ఆరోపించారు. తిరువాత ప్రభుత్వం చేసిన అధికార ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ శ్రీ రెడ్డి పైవిధంగా అన్నారు.

ప్రభుత్వంనుండివచ్చిన ఈ అధికార పత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించేందుకు ప్రాంతీయ సంఘం త్వరలోనే ఒక ఉప సంఘాన్ని నియమిస్తుందని కూడా శ్రీ రెడ్డి అన్నారు.

తెలంగాణా రక్షణలను గూర్చి మాట్లాడుతూ, ఈ రక్షణలు సురక్షితంగా వున్నాయని వీనిని ఆంధ్రప్రాంతంలో ఉపయోగించటం లేదనే ప్రభుత్వ వాదాన్ని మేం నమ్మంఅని శ్రీరెడ్డి అన్నారు. ప్రభుత్వం ఈపాటికే రిజర్వు బ్యాంకునుండి రు 18 కోట్లు ఎక్కువ అప్పుతీసుకుందని దాన్ని భర్తీచేసేందుకు బడ్జెటులో అవకాశం ఏమీ చూపలేదనీ అంటూ, "ప్రభుత్వం ఏ బాదర బందీ లేకుండానే ఇంత నిధిని తీసుకుందని ప్రజలను నమ్మమంటుందా?" అని ప్రశ్నించారు. ఈ విధంగా అదనపు నిధి తీసుకోవటం ప్రతియేటికి పెరుగుతూనే వుంది. ఈ విషయం కేంద్ర ఆర్థికమంత్రి రాష్ట్రప్రభుత్వ దృష్టికి తెచ్చిన సంగతి కూడా విదితమే.

ఈ రక్షణనిధులను ముట్టుకోకుండా, బ్యాంకునుండి తీసిన అదనపు సొమ్ము లోటును రెండు మూడేళ్ళలో భర్తీ చేసేందుకు వీలుగా బడ్జెటులో తగిన విధానం ప్రవేశపెట్టాలని శ్రీ అచ్యుతరెడ్డి సూచించారు.

ఎక్సైజు, రెవెన్యూ తదితర ఆదాయాలవల్లనే తెలంగాణ ఖర్చులో (కేటాయించినదాన్లో) రు. 9.2 కోట్లు మిగులుందన్న ప్రభుత్వవాదాన్ని శ్రీ రెడ్డి తిరస్కరించారు. ప్రభుత్వం ఇదివరకు చేసిన ప్రకటనలో మిగులు రూ. 6 కోట్లని మాత్రమే వుంది. రావాల్సిన ధనం ఇంతవరకు వసూలు అయినదే లేదన్న విషయం తెలిసింది అని శ్రీ అచ్యుతరెడ్డి అన్నారు. ప్రజలకు నిజాన్ని చెల్లడించేందుకు ఏర్పాటు చేయాలని కూడా ఆయన అన్నారు.

తెలంగాణాకు కేటాయించిన ఉద్యోగాలలో తెలంగాణేతరులను నియమించటానికి కారణం తగినంతమంది తెలంగాణావారు దొరకక్కపోవటమేనన్న ప్రభుత్వవాదంపట్ల ఆశ్చర్యం ప్రకటిస్తూ, అక్షరాస్యత, నిరక్షరాస్యులలో ఈ ప్రాంతంలో నిరుద్యోగులు చాలామంది వున్నారనీ, ఈ నిరుద్యోగితనోజు నోజుకు పెరుగుతూనే వుండగా తెలంగాణావారు తగినంతమంది దొరకలేదన్న ప్రభుత్వవాదం అర్థం కావటంలేదని శ్రీ అచ్యుతరెడ్డి అన్నారు. ప్రభుత్వ సర్వీసులలో తెలంగాణావారిని చేర్చుకోనే విషయంలో నిష్పక్షపాత బుద్ధిగల పెద్దమనిషిచే విచారణ జరిపించాలనికూడా శ్రీ అచ్యుతరెడ్డి కోరారు. ప్రజలలో ధైర్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం కొన్ని కీలక స్థానాలగల ఉద్యోగాలు తెలంగాణావారి కివ్వాలని, శ్రీ రెడ్డి సూచించారు.

టిబెట్‌లో సట్లెజ్‌పై "డాం": చైనా ఎత్తు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: భారత భూభాగంలో సట్లెజ్ నీరు ప్రవేశించేముందు టిబెట్‌లో అనదిపై "డాం" నిర్మించాలన్న చైనా సంకల్పం గురించి భారత ప్రభుత్వానికి తెలియదని ఉపవిదేశాంగమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు లోక్‌సభలో చెప్పారు.

గిజెంగాకు చైనా ప్రధాని సానుభూతి సందేశం

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 14: చైనా ప్రధాని శ్రీ చౌ—ఎన్—లై నేడు స్టాన్లీ విల్లీలోని లుముంబా అనుకూలప్రభుత్వనాయకుడు శ్రీ అంటోనీ గిజెంగాకు శ్రీ లుముంబా హత్యపట్ల సానుభూతిసందేశం పంపించారు.

లుముంబా వారిసహచరుల హత్యపట్ల చైనాప్రజలు అత్యంత క్రోధావేశులై వున్నారని సందేశంలో వెల్లడిచేయబడింది.

రాజీనామా ఇవ్వడానికి హామర్‌షెల్డ్ నిరాకరణ

తను వైదొలగితే మరొకరు ఆ పదవికి లభించరని సమితి కార్యదర్శి జవాబు

తటస్థ రాజ్యాలు కోరితే ఆలోచిస్తానని హామీ

ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 15: సోవియట్ రష్యా కోరిన విధంగా శ్రీహామర్‌షెల్డ్ ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా ఇవ్వటానికి నేడు నిరాకరించారు.

భద్రతా మండలిలోని అగ్రరాజ్య ప్రతినిధుల కోరికకు మరో సందర్భంలో అయితే తాము తల ఒగ్గి ఉండేవారమనీ, అయితే ప్రస్తుత పరిస్థితులలో తాము రాజీనామా ఇస్తే తమకు వారసులుగా మరొకరెవరూ నియమింపబడే అవకాశం కనిపించనందున తాము రాజీనామా చేయజాలమని శ్రీ హామర్‌షెల్డ్ అన్నారు.

ప్రధాన కార్యదర్శి పదవిని ఒక త్రిసభ్య కార్యనిర్వాహక వర్గంతో భర్తీచేయాలనీ, ఇందు ఒక పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధి, ఒక తటస్థ ప్రతినిధి ఉండాలని రష్యా కోరుతున్నదనీ, ఇలాంటి కార్యనిర్వాహకవర్గం తటస్థ రాజ్యాలన్నిటికి ఆయా రాజ్యాలు కోరుకున్న సాధనంగా వినియోగించజాలదనీ శ్రీ హామర్‌షెల్డ్ అన్నారు. ఈ విధంగా తాము రాజీనామా చేయలేని పరిస్థితిని సోవియట్ రష్యాయే సృష్టించిందని శ్రీ హామర్‌షెల్డ్ అన్నారు. "తమ శ్రేయస్సు దృష్ట్యాసూ, ఐక్యరాజ్య సమితి శ్రేయస్సు దృష్ట్యాసూ తటస్థ రాజ్యాలు నేను రాజీనామా చేయాలని కోరితేనేకాని ఆ విధంగా చేయటం జరుగదని శ్రీ హామర్‌షెల్డ్ అన్నారు.

"నా పలుకులు సుస్పష్టంగా ఉన్నాయని అనుకుంటున్నాను. ఈవిషయంలో నేను చెప్పవలసింది అంతే" అని శ్రీ హామర్‌షెల్డ్ అన్నారు.

"ఏ రాజ్యాలకొరకు సోవియట్ రష్యా పాటు పడుతున్నట్లు నటిస్తున్నదో ఆయా రాజ్యాల చేతులలోతుది నిర్ణయం ఉంది. నిజానికి ఆయారాజ్యాల పక్షాన రష్యా మాట్లాడుతున్నదని నేను అనుకోవటం లేదు." అని శ్రీ హామర్‌షెల్డ్ వివరించారు.

శ్రీ పాట్రిస్ లుముంబానూ, ఆయన అనుచరులనూ హత్యచేయటం సమితి ఏ ఏ సిద్ధాంతాల కొరకు ఏర్పడిందో ఆ సిద్ధాంతాలకు ఎడల జరిగిన ఘోరమైన నేరం అని శ్రీ హామర్‌షెల్డ్ అభివర్ణించారు.

11 మంది సభ్యులు కల భద్రతామండలి నేటి మధ్యాహ్నం సమావేశమైనప్పుడు శ్రీ హామర్‌షెల్డ్ కాంగోలో సమితి కార్యక్రమాన్ని సమర్థించటానికి గాను వేదిక నధిష్ఠించారు. నేటి ఉదయం జరిగిన సమావేశంలో సమితి ప్రధాన కార్యదర్శిని తీవ్రంగా ఖండించి రాజీనామా చేయమని కోరింది. నేటి మధ్యాహ్నం భారత కాలమానం ప్రకారం 1.45 గంటలకు మండలి సమావేశమైన వెంటనే ఉదయం సమావేశంలో రష్యా ప్రతినిధి శ్రీ మారిస్ జోరిన్ చేసిన ప్రసంగపు తర్జుమాలు ఇంగ్లీషు ఫ్రెంచి భాషలలో చదువబడ్డాయి.

ప్రస్తుత సమితి కార్యదర్శి అయిన శ్రీ హామర్‌షెల్డ్‌తో కలిసి పనిచేయటం అసాధ్యమని రష్యా అభిప్రాయపడుతున్నట్లు శ్రీ జోరిన్ ప్రసంగంలో సూచనలు కొనవచ్చాయి.

శ్రీ హామర్‌షెల్డ్ రాజీనామా చేయవలసి రావటానికి ఇదే గట్టి కారణంగా కనిపించవచ్చు.

శ్రీ హామర్‌షెల్డ్ తమ ప్రసంగంలో ఇలా అన్నారు. "ప్రస్తుతి ప్రధాన కార్యదర్శి పదవినిమిత్తం పోటాలుగా ఆఫ్రికాలోని కొత్త జేబాలలో ప్రచ్ఛన్నయుద్ధం రెచ్చగొట్టి, ఆఫ్రికాలో పెద్దరాజ్యాలు శుద్ధ బలగాలతో ఘోరణులను సమితి నిరోధిస్తూ వచ్చింది. ఈ సంస్థ పాటించినవారు ఇలాంటి పరిస్థితిని ఏదుర్కోవలసి వస్తుందని ఊహించి ఉండరు కూడ. అనేక కష్టాలమధ్య ఎంతగానో శ్రమించి సమితి కార్యభారం నిర్వహించింది. అనేక ప్రజల వ్యక్తిగత త్యాగాలద్వారా సమితి ఈ విధంగా వ్యవహరించదగలిగింది. మందట్లో ఈ ప్రయత్నాలు ఫలప్రదాలయ్యాయి. ఆఫ్రికా సమైక్యతనే ఆదర్శంగా సమితి వ్యవహరించటంవల్ల విదేశరాజ్యాల జోక్యంతో కూడుకున్న కొరియా, స్పెయిన్ పద్ధతి యుద్ధం ఆఫ్రికాలో నిరోధించబడింది.

అలాంటి స్వార్థ ప్రయత్నాల కిడ్డు నిలచిన సమితిని, తను పథకాలు తలక్రిందు పోయినందుకు ఆయారాజ్యాల వారు నిందిస్తారు.

ప్రధానంగా గత పరిస్థితులవంటి పరిస్థితులలోనే ఒక స్థానికసాయుధ సంఘర్షణ మనలను చెదరిస్తున్నది. ఈసంఘర్షణ అంతర్జాతీయ రంగంవరకూ వ్యాపించవచ్చు. ఈ విషయంలో పరిష్కారం సూచించదలాను.

ఇప్పుడు రాజీనామాచేస్తే కొత్తవ్యక్తిని ఆ పదవికి ఎన్నుకోవాలనే వాంఛ లేమకు లేనట్లుగా సోవియట్ రష్యా వికిదం చేసింది. అందుకు ప్రతిగా ఒక కొత్త ఏర్పాటు జరుగాలని పట్టుబట్టి నిశ్చయించింది. ఈ ఏర్పాటువల్ల కార్యవర్గం సమర్థంగా కృషిచేయటం అసాధ్యమౌతుందని నా అనుభవపూర్వకమైన దృఢవిశ్వాసం."

ప్రస్తుతం నేను రాజీనామా చేయటం చాలా క్లిష్టమైన విషయం. చాలా ప్రమాదకరమైంది కూడ. ఇందువల్ల సమితిని గాలివాటుకు వదలివేయటమే ఔతుంది. ఆ విధంగా చేసే అధికారం నాకులేదు. కొన్ని రాజ్యాలకు ఈ సంస్థ అత్యంత ప్రధానమైంది. ఆయా సభ్యదేశాలన్నిటికీ నేను బాధ్యత వహించవలసి ఉంది. ఇతర విషయాలన్నిటికన్నా ఈ బాధ్యత బృహత్తరమైనది."

"గత సంవత్సరం ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసమావేశంలో సోవియట్ ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ సమితి ప్రధాన కార్యదర్శికి రాజీనామా చేసే ధైర్యం ఉండాలని అన్నప్పుడు నేను చెప్పిన సమాధానం ఇదే. ఆనాడు శ్రీ క్రుశ్చేవ్‌కు చెప్పిన సమాధానాన్నే నేడు పునశ్చరణ చేస్తున్నాను."

"భద్రతామండలి శాశ్వత సభ్యులలో ఒక సభ్యుని విశ్వాసం కోల్పోయినందువల్ల సమితి ప్రధాన కార్యదర్శి రాజీనామా చేయవలసిన కారణం ఏర్పడిందని అంగీకరిస్తాను. అయితే ప్రస్తుత పరిస్థితిలో నేను రాజీనామా చేస్తే క్రొత్త కార్యదర్శిని ఎన్నుకోవటం జరుగదని సోవియట్ రష్యా స్పష్టం చేసింది."

"నేను రాజీనామా చేసినందువల్ల రష్యా కోరుకుంటున్నటువంటి ఒక త్రిసభ్య సంఘం ద్వారా సమితి కార్యక్రమ నిర్వహణకు ప్రపంచం తల ఒగ్గవలసి ఉంటుంది. ఈ కార్యనిర్వహణ వ్యవస్థ తటస్థ రాజ్యాల అవుసరాలకనుగుణంగా కృషిచేయటం దుస్సాధ్యం. అంతేగాక ఈపరిస్థితి సమితిలో అత్యంత ఉద్రిక్త వాతావరణం ఏర్పడినప్పుడు, ముస్సన్నడూ లేని కార్యభారం సమితిపై బడిన సమయంలో సంభవిస్తుంది".

"తటస్థ రాజ్యాలలో అత్యధిక సభ్యుల అభిప్రాయాలను మన్నించే అంతఃకరణ నాకు ఉంది. నేను ప్రస్తుతం అనుసరిస్తున్న ధోరణి పూర్తి ఫలితాలను స్వీకరించే ధైర్యం నాకు ఉందని సోవియట్ రష్యాకు హామీ ఇస్తున్నాను. తగినంత బలం లేకపోయినా, ఎదురౌతున్న ప్రమాదాల నెదుర్కోవటానికి ఉన్న సాధనాలు బలహీనంగా ఉన్నా పదవిలో ఉండటానికి తగిన ధైర్యం నాకు ఉంది."

"ఈ విషయంలో ఈ సంఘ సభ్యులు ఏమి నిర్ణయిస్తే అదే నా బట్టం ఔతుంది."

"శాంతియుత పద్ధతి సమాలోచన సాధనలో సభ్యదేశాలకు సమితి ఒక సాధకంమాత్రమే."

"ఈనాడు విమర్శకు గురి ఔతున్నది ఒక వ్యక్తికాదు. సంస్థకాదు. చేస్తున్న ప్రయత్నాలపైనే విమర్శ జరుగుతున్నది."

"సమస్యయొక్క వాస్తవాలను గమనిస్తే ఈ విషయం స్పష్టమౌతుంది. ఈ వాస్తవాలను రష్యా మరొకందుకు దుర్వినియోగపరుస్తున్నది" అని శ్రీ హామర్‌షెల్డ్ అన్నారు.

ప్రస్తుత పరిస్థితి వాస్తవాలపైన వ్యాఖ్యానిస్తూ శ్రీ హామర్‌షెల్డ్ "గత పదినెలలుగా ఆఫ్రికాలోని కొత్త జేబాలలో ప్రచ్ఛన్నయుద్ధం రెచ్చగొట్టి, ఆఫ్రికాలో పెద్దరాజ్యాలు శుద్ధ బలగాలతో ఘోరణులను సమితి నిరోధిస్తూ వచ్చింది. ఈ సంస్థ పాటించినవారు ఇలాంటి పరిస్థితిని ఏదుర్కోవలసి వస్తుందని ఊహించి ఉండరు కూడ. అనేక కష్టాలమధ్య ఎంతగానో శ్రమించి సమితి కార్యభారం నిర్వహించింది. అనేక ప్రజల వ్యక్తిగత త్యాగాలద్వారా సమితి ఈ విధంగా వ్యవహరించదగలిగింది. మందట్లో ఈ ప్రయత్నాలు ఫలప్రదాలయ్యాయి. ఆఫ్రికా సమైక్యతనే ఆదర్శంగా సమితి వ్యవహరించటంవల్ల విదేశరాజ్యాల జోక్యంతో కూడుకున్న కొరియా, స్పెయిన్ పద్ధతి యుద్ధం ఆఫ్రికాలో నిరోధించబడింది.

అలాంటి స్వార్థ ప్రయత్నాల కిడ్డు నిలచిన సమితిని, తను పథకాలు తలక్రిందు పోయినందుకు ఆయారాజ్యాల వారు నిందిస్తారు.

ప్రధానంగా గత పరిస్థితులవంటి పరిస్థితులలోనే ఒక స్థానికసాయుధ సంఘర్షణ మనలను చెదరిస్తున్నది. ఈసంఘర్షణ అంతర్జాతీయ రంగంవరకూ వ్యాపించవచ్చు. ఈ విషయంలో పరిష్కారం సూచించదలాను.

భూసంస్కరణ విషయంలో అన్నిరాష్ట్రాలకు ఒకే విధానం

ప్రణాళికా సంఘానికి వివిధ వాణిజ్య సంస్థల విజ్ఞప్తి

బొంబాయి, ఫిబ్రవరి 15: భూసంస్కరణల నుండి కొన్ని ప్రత్యేకతరగతుల భూములను మినహాయించాలన్న నిఘాయలకు తగిన పరిగణనయిస్తూ గరిష్ట పరిమితిని నిరయించే సందర్భంలో రాష్ట్రాలు అన్నీ ఒకేవిధమైన శాసనాలు చేసేవిధంగా సలహా ఇవ్వమని ఆయితే ఆఫ్రికాదేశాలలోని విషాద పరిణామాలు అంతర్జాతీయ సంఘర్షణలుగా పరిణమించకుండా ఉండాలంటే ఐక్యరాజ్యసమితిద్వారానే ఆయుధ సరఫరా జరగాలి:

"అయితే సాధారణ పరిభాషలో చెప్పాలంటే "ఈ విధానమే సమస్యా పరిష్కార సాధనం" అంటే సరిపోదు" అని శ్రీ హామర్‌షెల్డ్ అన్నారు.

వాణిజ్య పరిశ్రమలలకు చెందిన మూడు సంస్థలు నేడు ప్రణాళికా సంఘాన్ని అభ్యర్థించాయి.

భారత వాణిజ్యమండలి, బొంబాయి వాణిజ్య పారిశ్రామిక మండలి, మహారాష్ట్ర వాణిజ్యమండలులు ఒక సంయుక్త విజ్ఞప్తిపత్రం సమర్పిస్తూ మహారాష్ట్ర వ్యవసాయభూముల పరిమితి శాసనాన్ని రాష్ట్రంలోని వ్యవసాయ-పారిశ్రామిక వాస్తవిక పరిస్థితులదృష్ట్యా సవరించాలని అభ్యర్థించాయి.

మహారాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శాసనం ప్రణాళికాసంఘం ఆమోదించిన ఆదేశసూత్రాలకు దూరంగా ఉందని ఈ విజ్ఞప్తి విశదీకరించింది.



గంటల పంచాంగం

కార్యరినామ సం॥ ఫాల్గుణ శు॥ విదియ
1961 సం॥ ఫిబ్రవరి 17 శుక్రవారం

శు॥ విదియ ఉ. 7-18 తదియ తె. 4-40 పూర్వాభాద్ర వ. 2-36 వర్జ్యం రా. 11-33 ల 1-8 శు.

శు॥ చవితి ఫిబ్రవరి 18 శనివారం
శు॥ చవితి రా. 2-45 ఉత్తరాభాద్ర వ. 12-59 వర్జ్యం రా. 12-8 ల 2-8 శు.

ఆంధ్రపత్రిక

ఒకటేయని యొసరించిన
కకవర ఉత్రియము శవ మనంబున కనువా
డొరులను నని పేయకునికి
కరాయణము పరమధర్మపథములు శెల్లన్.
(మహాభారతము)

కార్యరినామ సం॥ ఫాల్గుణ శు॥ విదియ
శుక్రవారం

రైల్వే బడ్జెట్

సరుకు రవాణా రేట్లనుగాని, ప్రయాణికుల ఛార్జీలనుగాని పెంచకుండానే కేంద్రమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ 1961-62 సంవత్సరానికి రైల్వే బడ్జెట్ ప్రతిపాదించినందుకు మామూలు ప్రజలు, పారిశ్రామికవేత్తలు కూడా సంతోషిస్తారనడంలో సందేహంలేదు. తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో ఇది మొదటి సంవత్సరానికి వర్తించే బడ్జెట్ అయినప్పటికీ, ఇందులో ఏవిధమైన పెద్దమార్పులను ఉద్దేశించకపోవడం, ఇప్పుడు వస్తున్న ఆదాయంతోనే తృప్తి పడడం విశేషమనే చెప్పవలసి వుంటుంది. చేసిన మార్పులు రెండే రెండు వున్నాయి; అవి చిన్నవి. స్వల్ప ప్రమాణాలలో జరిగే సరుకు రవాణాలమీద ఇప్పుడున్న సర్‌ఛార్జీని మరొక 10% పెంచి రెట్టింపు చేయదలిచారు. సాధ్యమైనంతవరకు స్వల్ప ప్రమాణంలో సరుకు రైళ్లలో రవాణాకాకుండా చూడడమే తమ ఉద్దేశమనీ, ఈ రకమైన రవాణాలలో వ్యయబాధ్యతలు ఎక్కువగా, వచ్చేను లాభంతక్కువగాను వుంటున్నదనీ మంత్రి తమ నిర్ణయాన్ని సమర్థించుకున్నారు; పైగా రోడ్డు రవాణాను ప్రోత్సహించినట్లు కూడా అవుతుందన్నారు. తమతో అనుదినం పోటీపడి, రైల్వేల ఆదాయానికి అడ్డు వస్తున్న రోడ్డురవాణా పట్ల ఈమాత్రంఅభిమానంచూపడం మంచిదే.

మొత్తంమీద రైలుమార్గాల మీద కేంద్రానికివస్తున్న 'ఆదాయం, ఖర్చుకూడ ఆయేటికాయేడు ఎక్కువే అవుతున్నదిగాని తగ్గడంలేదు. 1959-60 లో 422 కోట్లు మాత్రమే వున్న ఆదాయం,వర్తమాన సంవత్సరంలో 458కోట్లు అయి, రానున్న ఆర్థికసంవత్సరానికి 499 కోట్లకు పైగా అంచనా వేయడానికి వీలైవున్నదంటే రాబడి ఏవిధంగా పెరుగుతున్నదీ గ్రహించవచ్చు. జరుగుతున్న సంవత్సరానికి (1960-61) ప్రయాణికుల ద్వారా ఆదాయం రు 125 కోట్లు రావచ్చునని అంచనా వేసుకుంటే అది 131 కోట్లకు పెరిగేట్లు లెక్కలు తెలియజేస్తున్నాయి. అంటే, ఈ మొత్తం పోను మిగతాది అంతా రైల్వేలకు సరుకురవాణాలమీద వచ్చే ఆదాయమే. ఇదేవిధంగా వచ్చేఆర్థిక సంవత్సరానికి మొత్తం 499కోట్ల రాబడి అంచనాలలో రైల్వేమంత్రి చెప్పినట్లు సరుకురవాణా దాదాపు కోటిన్నర టన్నుల వరకు ఎక్కువకావచ్చు కాబట్టి దాని ద్వారా వచ్చే ఆదాయం ప్రయాణికుల ద్వారా వచ్చే దానికంటె అధికంగా వుంటుంది.

ఈ విధంగా అధికాదాయం వస్తున్న కారణం చేతనే సరుకు రవాణా సౌకర్యాల అభివృద్ధి పట్ల చూపుతున్నంత శ్రద్ధను రైల్వే అధికారులు ప్రయాణికుల సౌకర్యాల అభివృద్ధి పట్ల చూపడం లేదేమో ననిపిస్తుంది.

సరుకులు వాగెన్లకుఎక్కించినట్లే మూడో తరగతి ప్రయాణికులను పెట్టెలలోకి ఎక్కించడంగా వున్నదిగాని ప్రస్తుత పరిస్థితి అందుకు భిన్నంగావున్నట్లు తోచదు. ఈ విషమావస్థను పరిష్కరించే మార్గమేమిటో రైల్వే మంత్రి తమ ప్రసంగంలో సూచించలేదు. రద్దీ ఎక్కువగా వున్న మార్గాలలో దీర్ఘప్రయాణాలకు, దగ్గిర ప్రయాణాలకు కూడా అదనపు రైళ్ళను నడిపినప్పుడే ఈపరిస్థితి కొంతవరకు సర్దుబాటు అయ్యే వీలుంటుంది.

ఇది ఇలా వుండగా, రైలు మార్గాల అభివృద్ధి విషయంలో కూడా మొత్తం దక్షిణాపథం మీదనే శీత కన్ను వేసినట్లు కనిపిస్తుంది. అందులోనూ ఆంధ్ర ప్రాంతంపరిస్థితి మరీఅధ్వాన్నం. విస్తీర్ణంలోను, జనాభాలోను రాష్ట్రం దేశంమొత్తంమీద ప్రముఖస్థానం ఆక్రమిస్తున్నా, వున్న రైల్వే సౌకర్యాలు బహు స్వల్పం. ఇప్పుడున్న మూడు మార్గాలు ప్రజల అవసరాలకు చాలవు. ఇటు మద్రాసు నుంచిగాని, అటు శ్రీకాకుళం నుంచిగాని ఆంధ్ర రాజధానికి చేరాలంటే ఎన్నోఅవస్థలు పడవలసి వస్తున్నది. మద్రాస్ హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ బండిని నిలిపివేయడంతో ఈ ఇబ్బందులు ఎక్కువైనవేగాని తగ్గలేదు. మూడోప్రణాళికలో 1255 కోట్ల రూపాయలు రైల్వేల అభివృద్ధికి ఖర్చుచేయబోతున్నా దీనిలో ఆంధ్రప్రాంతానికి వినియోగపడేది బహు స్వల్పంగానే వుంటుంది. ఒక్కబెలదిళ్ల-కొత్తవలస (అదీ ముడి ఇనుము ఎగుమతి అవసరం కోసం ఏర్పడుతున్నది) మార్గం తప్ప మరొక కొత్తమార్గం నిర్మాణానికి పథకమే లేదు.

ఈ పరిస్థితులు సక్రమంగా సర్దుబాటు కావాలంటేఆంధ్రకు ప్రత్యేక రైల్వేమండలం అవసరం. దీన్నికాదని, ఆంధ్రలో సాధించగలిగింది అత్యల్పం.

డాక్టర్ వి. ఎస్. కృష్ణ

పుష్కరంపైగా ఆంధ్రవిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులుగా ఉంటూ, మొన్న మొన్నటే విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం అధ్యక్షపదవి స్వీకరించిన డా. వి. ఎస్. కృష్ణ, గుండెపోటువల్ల ఆకస్మికంగా మరణించారన్న వార్త, యావదాంధ్రులకు అశనిపాతంవంటిది. వారి మృతికి దేశంలో పరితపించని విద్యావేత్త ఉండరు. పండి పరిణతి చెందిన వారి అనుభవం, ప్రతిభాసంపత్తి, భారతదేశంలో విద్యావిధానాభివృద్ధికి దైవదుర్విపాకంవల్ల, వినియోగపడకుండాపోవడం దురదృష్టం.

ఆంధ్ర విశ్వవిద్యాలయాభివృద్ధికి మూలపురుషులై కులపతి త్రయంగా ప్రసిద్ధి కెక్కిన వారిలో శ్రీ వి. ఎస్. కృష్ణ ఒకరు. డా. రాధాకృష్ణ, డా. కట్టమంచి రామలింగారెడ్డి గారల తర్వాత, ఉపాధ్యక్ష పదవి నధిష్ఠించి, విశ్వవిద్యాలయాన్ని వారిలా సమర్థతతో నిర్వహించి, మరింత అభివృద్ధి లోకి తేగలగటం సామాన్యులకసాధ్యం. ఆ అర్హత, దక్షత ఒక్క వి. ఎస్. కృష్ణకు ఉండుటచేతనే రామలింగారెడ్డి తర్వాత సెనెట్ సభ్యులు వారిని ఏకగ్రీవముగా ఉపాధ్యక్ష పదవికి ఎన్నుకున్నారు.

శ్రీ కృష్ణ, విశ్వవిద్యాలయమునఉపన్యాసకులుగా,ఆచార్యులుగా, రిజిస్ట్రారుగా ఉపాధ్యక్షులుగా వివిధపదవు లలంకరించి, దాదాపు 30 సంవత్సరములు అన్నిరకాల అనుభవాన్ని సంతరించుకున్నారు. డా॥ రామలింగారెడ్డి ఉపాధ్యక్షులుగా ఉన్నంత కాలము, శ్రీ కృష్ణ వారికి కుడిభుజమువలె ఉండేవారు. విద్యావిధాన రహస్యములను కూలంకషముగా నెరిగిన దిట్ట. ఆయన ఆర్థిక శాస్త్ర ప్రావీణ్యత అపారము.

1949లో శ్రీ రామలింగారెడ్డి మైసూరు ప్రొఫెసర్ పదవి స్వీకరించటానికి వెళ్ళిన తరువాత, విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షపదవిని శ్రీ కృష్ణ అధిష్ఠించారు. వీరి హయాంలోనేఆంధ్ర దేశములో కళాశాలల సంఖ్య బాగా అభివృద్ధి అయినది. విశ్వవిద్యాలయంలో కూడా అనేక కొత్త విజ్ఞాన శాఖలు వెలసినవి. జియా ఫిజిక్స్‌లో ఎం. ఎస్. సి, పార్మసీలో డిగ్రీకోర్సు, సంఖ్యాశాస్త్రంలో ఎం. ఎస్ సి, అప్లయిడ్ జియాలజీ, టీచర్ ట్రెయినింగ్‌లో ఎం.ఎస్.సి, యం. పార్మసీ, సివిల్ మెకానికల్, ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో బి. యి. న్యూక్లియర్ ఫిజిక్స్‌లో ఎం. ఎస్. సి, సంస్కృతంలో ఆనర్స్, ఎనలిటికల్ కెమిస్ట్రీలో ఎం. ఎస్. సి. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ ఈ మొదలైన విభాగాలలో చెప్పుకోతగ్గ కొన్ని కొత్త కోర్సులు.

1931లోవిశ్వవిద్యాలయంలో చదువుకోవచ్చిన వారినంఖ్య 30 మందికాగా, ఈ ముప్పై ఏళ్ళలోనూ దాదాపు 2 వేలపైచిలుకు అయింది. విశ్వవిద్యాలయం అవతరించినప్పుడు కళాశాలలు 13 ఉండగాఇప్పుడు మూడు నాలుగురెట్లు పెరిగినవి. ఈ అభివృద్ధి అంతటికి ముఖ్య కారకులు శ్రీ కృష్ణాయే నని చెప్పడం అతిశయోక్తి కాదు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆర్థిక పరిస్థితి కూడా వీరి హయాంలో చాలా మెరుగైంది. విశ్వవిద్యాలయ నిర్వహణలో వీరి దక్షత, ప్రభుత్వాలకు నచ్చచెప్పి ధనం సంపాదించుటలో వీరి చాకచక్యం ఇందుకు కారణం. అటు అధ్యాపకులకు, ఇటు విద్యార్థులకు అభిమానపాత్రుడై "ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని దేశం మొత్తంమీద గర్వకారణంగా చేసిన వ్యక్తి గతించడం ఆంధ్రులకు తీరనిలోటు.

లుముంబా హత్యకు సమితిదే బాధ్యత

ఘనాఅధ్యక్షుడి ఆరోపణ

అక్రా (ఘనా), ఫిబ్రవరి 14 : కాంగో మాజీ ప్రధాని శ్రీ పాట్రిస్ లుముంబా, వారి సహచరుల హత్యకు ఐక్యరాజ్యసమితే కారణమని ఘనా అధ్యక్షుడు డా. క్వామే నుక్రుమా నేడు రేడియో ప్రసారంలో ఆరోపణ కావించారు.

సమితి వైదొలగేట్లయితే కాంగోలో అంతర్యుద్ధమే

లుముంబా హత్య ఘోరమని నెహ్రూ

కాంగో స్వాతంత్ర్యరక్షణకు వినియోగిస్తామని హామీ ఇస్తే సైన్యాలు పంపడానికి ప్రధాని సంసిద్ధత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 : కాంగోలో జరుగుతున్న సంక్షోభం, ఆదేశం ప్రథమ ప్రధానమంత్రి శ్రీ పాట్రిస్ లుముంబా హత్య ఇవి రెండూ తమకు 'తీవ్ర ఆందోళన' కలిగించాయని భారత ప్రధాని శ్రీ నెహ్రూ లోక్‌సభలో అన్నారు.

ఆయన అతి దారుణంగా, బలవంతంగా చంపబడ్డారు. హత్యకు దూరంగావున్న వ్యక్తులు ఆయనను చంపారు. వారే సమితి కార్యకలాపాలను నిందించినవారు. వారే సమితిని, సామరస్య సాధక సంఘాన్ని అనేక విధుల అవమానపరిచారు" అని శ్రీ నెహ్రూ లోక్‌సభలో తెలిపారు. నెహ్రూ ప్రసంగాన్ని అతి నిశ్శబ్దంగా సభ్యులు విన్నారు.

"ఈ సంఘటన ప్రతివారికీ ఆగ్రహం కలిగించింది. కలిగిస్తోంది కూడా. ఇప్పటికే దీని పరిణామాలు చాలా కనిపిస్తున్నాయని" శ్రీ నెహ్రూ అన్నారు.

సమితి కోరికపై భారతదేశం సైనికులను పంపడానికి సిద్ధమేనని అయితే అక్కడి ప్రజల స్వాతంత్ర్యసంక్షేమాలకొరకుగాని ప్రస్తుతంఅక్కడుపరిపాలిస్తున్న 'బందిపోటు ప్రభుత్వ' నపోయానికి కాదని అల్లా అని తమకు హామీ యివ్వాలని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

శ్రీ కె. గోపాలన్, శ్రీ డాంగేలు ప్రవేశపెట్టిన విరామ తీర్మానాలకు సమాధానంగా ఒక ప్రకటన చేస్తూ, "నా ప్రభుత్వం తరపున నా మాట్లాడుతున్నాను. కాంగో సంఘటనలపై మనం ఎంత ఆందోళనను కనబరచినా, గత 6 మాసాలుగా సమితి కాంగో యెడల అనుసరిస్తున్న విధానాలను మనం సమ్మతించకపోయినప్పటికీ, కాంగోనుంచి సమితి ఉపసంహరించుకోవడమనగా కల్లోలమే"నని శ్రీ నెహ్రూ పునరుద్ఘాటించారు. దానివల్ల అంతర్యుద్ధం అనేక విధాల విదేశీ జోక్యం ఏర్పడుతుందని శ్రీ నెహ్రూ అన్నారు.

కాంగో సమస్యను అంతం చేయాలంటే ముందు అక్కడ తిష్ట వేసుకుని కూర్చున్న విదేశీయులు ముఖ్యంగా బెల్జియన్లు వెళ్ళిపోవాలి. సమితి కాంగోనుంచి విదేశీయులు వెంటనే వెళ్ళిపోయేట్లుచేసి, వారిని కట్టుదిట్టం చేయాలని భారతదేశం భావిస్తున్నది. కాంగో సైనిక దళాలను వెంటనే నిరాయుధులను చేయాలి. వారిపై నిర్బంధాలు విధించాలి. కాంగో స్వాతంత్ర్యాన్ని సంరక్షించాలి. అక్కడి ప్రజలు పార్లమెంటును ఎన్నుకుని, తమకు కావలసిన ప్రభుత్వాన్ని తామే ఏర్పరుచుకునే అవకాశాన్ని కలిగించాలని శ్రీ నెహ్రూ విజ్ఞప్తి చేశారు.

పరిస్థితి అదుపులోకి వచ్చాక పార్లమెంటును సమావేశపరచి ప్రజలు కోరిన విధంగా సమితి ప్రభుత్వాన్ని ఎన్నికచేసే అవకాశాన్ని కల్పించగలగాలి అని శ్రీ నెహ్రూ అన్నారు.

సమితికి, తదితర దేశాలకు భారతదేశం తన వాదాన్ని వివరించింది. సమితి కాంగోలో తప్పక వుండాలి. లేకపోతే అంతా నాశనమయిపోతుంది. ప్రస్తుతం సమితి పనిచేస్తున్న విధానంతో భారతదేశం అంగీకరించదు. భారతదేశం సూచించిన విధంగా సమితి తన కార్యకలాపాలను మార్చుకుంటే, సమితికి భారతీ అనుకూలంగా వుంటుందనీ, యుద్ధదళాలు పంపేందుకు సిద్ధంగా వుంటుందని శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో నొక్కి వక్కాణించారు. ఆ విధానాన్ని భారతదేశం ఇప్పుడు కూడా కొనసాగిస్తున్నది. భద్రతా సంఘం నిర్ణయం కొరకు భారతదేశం ఎదురు చూస్తున్నది. దానినిబట్టి తన విధానాన్ని రూపొందించుకొంటుంది.

సమితి ప్రధాన కార్యదర్శిగా శ్రీ డాగ్ హామర్‌షెల్డ్‌ను తొలగించబోమని నిన్న సోవియట్ రష్యాచేసిన ప్రకటనను శ్రీ నెహ్రూ ప్రస్తావించలేదు.కాంగోలో ఐక్యరాజ్యసమితి కార్యకలాపాలను ఆయన పూర్తిగా బలపర్చారు. కాంగోలో జాతీయవాదులకు మద్దతుతూగా స్వాతంత్ర్య పరిరక్షణకు సమితిసైన్యాలు మరింత గట్టిగా పని చేయాలని నెహ్రూ స్పష్టంచేశారు. కర్నల్ ముబుల కార్యకలాపాలను, కటాంగాలో పోంబే పరిపాలనను ఆయన విస్పష్టంగా గర్హించారు.

"లుముంబాను హత్యచేశారు. అందులో సందేహం ఏమాత్రంలేదు. అయితే కటాంగా అధికారులు ఈ హత్యోదంతాన్ని వివరించిన తీరుమాత్రం చాలా అసాధారణంగా, దుస్సాహసంగా కనిపిస్తోంది. ఈ హత్యతో తమకేమీ సంబంధంలేదని చెప్పినా, దీనికంతకూ కారకులు తామేనన్న నమ్మకం కుదిరేందుకువారు చెప్పవలసినది, చేయవలసినది అంతా చేశారు" అని శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీయుతులు డాంగే, ఎ. కె. గోపాలన్ గారలు విరామతీర్మానాలకు నోటీసు ఇచ్చినసంగతి సభాపతి శ్రీ అయ్యంగార్ ప్రధానమంత్రి దృష్టికితేగా, శ్రీ నెహ్రూ, కాంగో సమస్యపై సుదీర్ఘమైన ప్రకటనచేశారు. అనేక కలలుగన్న అక్కడి పరిస్థితి నానాటికి ఎలా క్షీణించి, విషమంగా తయారవుతూ వచ్చినదీ శ్రీ నెహ్రూ వివరించారు. ఇందుకు సంబంధించిన ఆయా రాజ్యాలను, ఐక్యరాజ్య సమితిని, ఈ పరిస్థితినురించి భారతప్రభుత్వం హెచ్చరిస్తూనే ఉన్నదని తీసుకోవలసినచర్య లేమిటో సూచిస్తూనే వచ్చిందని కాంగో పార్లమెంటును సమావేశపరచి, ఎటువంటి ప్రభుత్వం కావాలో ఏర్పాటు చేసుకునే అవకాశం ఆ పార్లమెంటుకు ఇవ్వడం, బయటి రాజ్యాల ప్రమేయం నివారించడం ముఖ్య కర్తవ్యమని తాను సమితి సర్వప్రతినిధి సమావేశంలో స్పష్టంచేసే ఉన్నానని శ్రీ నెహ్రూ ఈ సందర్భంలో చెప్పారు.

కొన్ని విదేశాల దుర్బుద్ధి

ఐక్యరాజ్య సమితి, న్యూయార్క్, ఫిబ్రవరి 16 : ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్‌ను భారత ప్రధాని నెహ్రూ నిన్న ఒక సందేశం పంపారు. అందులో కాంగోలో పరిస్థితిని అదుపులోపుంచేందుకు సమితి ప్రధానకార్యదర్శి శక్తి వంచనలేకుండా కృషి చేస్తున్నారని కీర్తించారు.

బెల్జియన్ల బహిష్కరణ

లుముంబా హత్యకు ఘనా ప్రతీకారం

అక్రా, ఫిబ్రవరి 16 : లుముంబా హత్య ఫలితంగా ఘనాలోని బెల్జియన్ పౌరులందరినీ దేశంనుంచి బహిష్కరిస్తాము.

బెల్జియన్ల నివాసానుమతి పత్రాలను పునః పరిశీలించటం జరుగుతున్నదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెల్లడించారు. ఈ పత్రాలలో చాలావాటిని యిదివరకే ఉపసంహరించినట్లు ఆ పత్రాలతాలూకు వ్యక్తులు దేశం విడిచిపెట్టి పోవటానికి 40 గంటలు వ్యవధి యిచ్చినట్లు ఆయన తెలియజేశారు.

ఘనాలో 15-20 మంది బెల్జియన్లు మాత్రమే ఉన్నట్లు తెలుస్తున్నది.

గతడిశెంబర్ మొదట్లో శ్రీ లుముంబా అరెస్టు కావటంతోనే ఘనా, బెల్జియంతో గల దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకొనియుంది. ఆ తర్వాత 48 గంటల్లోనే అక్రాలోని బెల్జియన్ రాయబారి యమ్. గెరాల్డ్ వాల్ రాబెన్స్ దేశాన్ని విడిచిపెట్టిపోవలసి వచ్చింది.

ఒరిస్సాలో మిశ్రమ మంత్రివర్గం రద్దుకు ముఖ్యమంత్రి నిరాకరణ

అధ్యక్షుని సలహాకోసం మంత్రి ప్రయాణం రాష్ట్రపతి పాలనకు మాజీమంత్రి సూచన

కటక్, ఫిబ్రవరి 16 : ఒరిస్సా రాజకీయపరిస్థితిని గూర్చి అత్యవసరంగా చర్చించేందుకు నిన్న ఢిల్లీకి వెళ్ళిన ఒరిస్సా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ విజయానందపట్నాయక్, మిశ్రమప్రభుత్వంపట్ల అధికసంఖ్యాక కాంగ్రెసు శాసనసభ్యుల తీవ్ర ప్రాతికూల్యాన్ని నెల్లడిస్తూ, ముఖ్యమంత్రి డా. మహతాబ్‌కు ఒకలేఖ వ్రాసినట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితులలో గవర్నరు ప్రసంగ చర్చానంతరం ఒరిస్సా శాసనసభను వాయిదా వేయటం మంచిదనికూడా వీరు తెలిపినట్లు తెలుస్తోంది.

అయితే ముఖ్యమంత్రి డా. మహతాబ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవ రెడ్డితో టెలిఫోను సంభాషణల అనంతరం, సరఫరాలమంత్రి శ్రీ నీలమణి రౌతిని ఈరాత్రి ప్రస్తుత పరిస్థితులకు తగినసలహాలు శ్రీ రెడ్డినుండి పొందేందుకు కలకత్తా పంపారు. ప్రస్తుతమిశ్రమ ప్రభుత్వంబదులు కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పడటంపట్ల తమ తీవ్రనిరసనను కూడా శ్రీ రెడ్డికి ముఖ్యమంత్రి తెలిపినట్లున్నూ, అలా ఏర్పడ్డ కాంగ్రెసుప్రభుత్వం అస్థిరమనె నమ్మకం ముఖ్యమంత్రికి వున్నట్లూ, ఈ మిశ్రమప్రభుత్వంకనీసం బడ్జెటు ఆమోదం పొందినదాకా వుంచేటపై రద్దుకావచ్చన్న అభిప్రాయంతో ముఖ్యమంత్రి వున్నారనీ తెలుస్తోంది.

ప్రస్తుతం బడ్జెటు ఈ పర్యాసంతయారుచేయటంలో నిమగ్నులైవున్న ఆర్థికమంత్రి, గణతంత్ర పరిషత్తు నాయకులు అయిన శ్రీ ఆర్. యన్. సింగ్‌దేవ్, కాంగ్రెసులో చెలరేగిన కలతల కారణంగా తాము బడ్జెటు ప్రతిపాదించాలనో లేదో అని ఆలోచిస్తున్నట్లు పరిషత్తు సన్నిహితవర్గాల వార్త.

ముఖ్యమంత్రి డా. మహతాబ్ ఈ నెల 20వ తేదీ కాంగ్రెస్ పార్టీ సమావేశం ఏర్పాటుచేయమని శాసనసభా కాంగ్రెసుపక్ష కార్యదర్శిని కోరినట్లు కూడా తెలుస్తోంది.

మాజీ కాంగ్రెస్ మంత్రి శ్రీ పవిత్ర మోహన ప్రధాన్ ఒక గోష్ఠిలో ప్రసంగిస్తూ ప్రస్తుత మంత్రివర్గానికి బదులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయటం తమకు సమ్మతం కాదన్నారు. తమకున్న కొద్ది పాటి మెజారిటీతో మంత్రివర్గ నిర్మాణం అసంభవమని గతానుభవం గుణపాఠం నేర్పినని కూడా అన్నారు. అందువల్ల, ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పడేటట్లయితే శాసనసభా సభ్యత్వంనుండి తాము వైదొలగడానికి అనుమతించవలసిందిగా శ్రీ సంజీవరెడ్డిని అరించినట్లు, ఇప్పుడీ బడ్జెటు సమావేశం తిరువాతనో మిశ్రమ మంత్రివర్గం రద్దయి రాష్ట్రపతి పాలనం ఏర్పడాలనీ శ్రీ ప్రధాన్ సూచించాడు.

చరిత్రలో ఎరుగని ఘోర సంఘటన

బెల్ గ్రేడ్, ఫిబ్రవరి 15 : శ్రీ లుముంబా హత్యని "ఇటీవలి చరిత్రలో కనీ వినీ ఎరుగని ఘోరం" అని యుగోస్లావియా అధ్యక్షులు మార్షల్ టిటో అన్నారు.

తమ ప్రకటనలో శ్రీ టిటో ఇలా అన్నారు : శ్రీ లుముంబాను సరహంతకుడు షోంబే చేతులో పెట్టటం శ్రీ లుముంబాను అంతం చేయటానికి పన్నిన పన్నాగమని నేను దృఢంగా నమ్ముతున్నాను.

నైతికంగా ఈ పని కంతటికీ బాధ్యత, మనం ఒకసారి హెచ్చరించిన ఐక్యరాజ్య సమితిలోని కొన్ని వర్గరాజ్యాలదే. ముఖ్యంగా సేర్సులు బెల్జియం సామ్రాజ్యవాదులే నని నా నమ్మకం. షోంబే, మొబూటూ, కసవాబూలు కేవలం వారు ప్రయోగించే ఆయుధాలు మాత్రమే."

లేఖలు:

రాష్ట్రంలో ధాన్యంవ్యాపారం: కేంద్రం విచిత్ర వైఖరి

ఆర్యా,

గత కొలది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం రిజర్వుబ్యాంకువారు ధాన్యం మీద వర్తకులకు అప్పులు యిచ్చేదానికి షెడ్యూలు బ్యాంకులమీద ఆంక్ష విధించారు. సదరు ఆంక్షయొక్క ఉద్దేశ్యము ధాన్యం ధరలు తగ్గుటకు అని ప్రభుత్వం అభిప్రాయపడినది. ప్రస్తుతం పరిస్థితులు చక్కబడినవని భావించి రిజర్వు బ్యాంకు ఆంధ్రప్రదేశ్‌లో తప్ప మిగతా రాష్ట్రాలలో సదరు నిర్బంధమును తొలగించినది.

ఒకప్రక్క అధికోత్పత్తి సాధించవలెనన్న, రైతుకు మంచి ధరలు కిట్టుబాటు ఉంటేనే అధిక పంటయందు రైతులు ఆసక్తి కనుపరుస్తారని ఆహారశాఖ చెబుతూనే ధరలు తగ్గే నిమిత్తం బ్యాంకులు యిచ్చే అప్పుల మీద నిర్బంధం విధియుటలో ఎంతవరకు సమంజసమైనదో అందరికి తెలిసినదే. దేశంలోకెల్ల అధికంగా వరి ఉత్పత్తి అయ్యే ఆంధ్రప్రదేశ్‌లోని రైతులు పండించి అమ్ముకొన్న ధాన్యానికి, యీ బ్యాంకుల మీద ఆంక్ష మూలంగా వర్తకులు, మిల్లర్లు డబ్బు సకాలంలో చెల్లించక పోవుచున్నందువల్ల యిన్ని సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రైతులు చాలా బాధలకు లోనైనారు. వర్తకులకు, మిల్లర్లకు బ్యాంకులు ధారాళంగా అప్పులు యిచ్చి వాగాను వస్త్రాలు, రవాణా సౌకర్యాలు వీలుగా కల్గించినప్పుడు మాత్రమే రైతులకు సరియైన సరఫరా, సకాలంలో సొమ్ము చేతికి అందుతాయి.

అందువలన రిజర్వు బ్యాంకు సదరు విషయం సమగ్రంగా పునరాలోచించి ఆంధ్రప్రదేశ్‌లో కూడా సదరు నిర్బంధం తొలగించెదరని ఆశిస్తున్నాము.

శ్రీ చుంచర్ల గుప్తేశ్వరరావు,
(వాణిజ్య మండలి కార్యదర్శి).
(తాడేపల్లిగూడెం)

* * *

రాష్ట్రానికి అగౌరవం

ఆర్యా,

రిజర్వుబ్యాంకువారు ఆహార ధాన్యాలపై అప్పులిచ్చు విధానాన్ని సవరించటం సంతోషకరం. కాని దేశం మీత్తమునకు నిబంధనలను సడలిస్తూ ఆంధ్రకు మాత్రం యీ సడలింపును మినహాయించడం దారుణం. ఇది రాష్ట్ర గౌరవానికి సంబంధించిన విషయం. భారతదేశంలో ఆంధ్ర లాంటి మిగులు రాష్ట్రాలు యింకా ఉన్నవి. వాటన్నిటికి నిబంధనలు అనగా అప్పు యిచ్చే విధానమున కొంత సడలించుతూ ఆంధ్రకు మాత్రం పాత నిబంధనలనే అమలులో ఉంచటం కేవలం ధాన్యం వ్యాపారులకు సంబంధించిన సమస్య కాదు. ఇది రాష్ట్ర ప్రభుత్వమునకు తద్వారా రాష్ట్ర ప్రజల గౌరవమునకు సంబంధించిన విషయం. కేంద్రం దృష్టిలోనూ, రిజర్వు బ్యాంకు దృష్టిలోనూ, ఆంధ్రకున్న స్థానాన్ని ఎరుకపరుస్తున్నదీ విషయం. ఇప్పుడైనా రాష్ట్రప్రభుత్వం రిజర్వుబ్యాంకువేత ఈ సూతన నిబంధనలను మనకు కూడా వర్తింప జేయుటకు కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

కె. రోశయ్య, (తెనాలి).
(గుంటూరుజిల్లా అఖిల వర్తకసంఘం కార్యదర్శి)

* * *

వర్తకుల ఇక్కట్లు

ఆర్యా,

పశ్చిమ గోదావరి జిల్లాలోని ముఖ్య కేంద్రం అందున నర్సాపురం మార్కెట్టుకు క్రొత్త ధాన్యం విపరీతంగా వచ్చుచున్నది. తరుగుం రాష్ట్రములకు ఎగుమతులు నిమిత్తం తయారుచేయబడిన లియ్యంతోను క్రొత్త ధాన్యంతోను బిల్లులు, గోదాములు నిండిపోయి రవాణా లేకపోవుట చేతనున్నూ, బ్యాంకులు ధాన్యంపై అప్పులు యివ్వక పోవుటచేతనున్నూ, ఇంతవరకు ఖరీదుచేసిన ధాన్యంకు రైతులకు సొమ్ము చెల్లించలేక పోతున్నారు. లోగడ చేసిన అప్పులు తీర్చుకొనుటకున్నూ దాళ్వా పంట పూడ్చు పెట్టుబడులకున్నూ సొమ్ములేక రైతులు చాలాయిబ్బందులు పడుచున్నారు. నుమూరు మూడు నెలల క్రితం ఎగుమతుల నిమిత్తం తయారుచేయబడిన లియ్యం గిడ్డంగులలో మగ్గిపోయి పాడైపోవుచున్నది. వీటి కన్నింటికీ వ్యాగనుల కొరతయే కారణము.

కేరళ, మైసూరు, మద్రాసు వంటి తరుగు రాష్ట్రములకు ఎగుమతి నిమిత్తం లియ్యం తయారుచేసి సిద్ధంగా ఉంచి నర్సాపురం స్టేషన్‌లో వాగనుల నిమిత్తం 1960 నవంబరు నెలనుంచి పెట్టబడిన సుమారు 1300 ఇండెంట్లకు ఒక్క వాగను కూడా నమ్మయిచేసి యుండలేదు. రైల్వే అధికారులకు తంతిద్వారానున్నూ, విజ్ఞప్తులు ద్వారానే అనేక పర్యాయములు విజ్ఞప్తులు పంపుకున్నూ అధికారులు శ్రద్ధ వహించి యుండలేదు. ఈ పరిస్థితులలో మిల్లులు మూసివేయుట తప్ప వేరే మార్గం కనుపించుట లేదు. రైతులకు సొమ్ము అందక సకాలంలో దాళ్వా పూడ్చులు జరుగక పంట నష్టం కూడా కలుగుతున్నది.

కాబట్టి ప్రభుత్వమువారు, రైల్వే అధికారులు వెంటనే ఇది గమనించి వెంటనే వాగనులు నమ్మయి చేయించి రైతు మిల్లరుల, వర్తకుల, రైతుల ఇక్కట్లు తొలగింపవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

చెరుకూరి లక్ష్మణరావు (నరసాపురం)

* * *

కేంద్రం ధోరణి

ఆర్యా,

ఆంధ్రదేశపు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వము చెయ్యవలసిన పనులను ఆంధ్ర ప్రజా ప్రతినిధులు కేంద్ర మంత్రివర్గమును ఒత్తిడిచేసి అడుగుటలేదు. మనకంటె విస్తీర్ణములోనూ, జనాభాలోనూ కూడ తక్కువ అయిన తమిళనాడుకు జరుగుచున్న కేంద్ర సహాయములో మనకు సగము కూడా జరుగుటలేదన్నచో అతిశయోక్తి కాదు. క్రొత్త రైల్వే మార్గములు మన ప్రక్క రాష్ట్రములలో వేసి మనకు ఎక్కడో ఒకచోట మీటరు గేజిని బ్రాడ్‌గేజి చేసి గొప్ప ఉపకారము చేసినట్లు రైల్వే పాలకవర్గము భావించుచున్నారు. మన జనాభాకు తగిన ఉద్యోగములు మనవారికి రైల్వేలో లేవు.

తమ ప్రాంతమును బాగుచేసుకోవలెనను ఆదర్శముకలిగి, ధైర్యము వాగ్దాటి గలవారిని తమ ప్రతినిధులుగా ఎన్నుకోవలెనుగాని పార్టీని దృష్టిలో ప

రాష్ట్రంలో 100 విత్తన క్షేత్రాల నిర్మాణానికి ప్రయత్నాలు

వ్యవసాయశాఖ జాయింటు డైరెక్టరు డాక్టరు రెడ్డి వెల్లడి

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 16: రాష్ట్రంలో సుమారు రూంద పెద్దతరహా విత్తనక్షేత్రాలను, ఒక్కొక్కదానికి 100 ఎకరముల చొప్పున ప్రారంభించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించిందని వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ టి. వి. రెడ్డి నేడిక్కడ ఒక పత్రికాగోష్ఠిలో తెలియజేశారు.

వ్యవసాయంలో ఉత్తమ విత్తనాలు కాటుటవల్ల ఫలసాయంలో సుమారు 10 నుంచి 15 శాతంవరకు అధికోత్పత్తి కనిపించిందని శ్రీ రెడ్డి తెలిపారు. అధిక వ్యవసాయోత్పత్తి కీపద్ధతి ఉత్తమమార్గంగా గుర్తించబడింది. ద్వితీయపంచవర్ష ప్రణాళికకు పూర్వం ఉత్తమ విత్తనాన్ని ప్రభుత్వ పరిశోధనాకేంద్రంలో నూక్లియస్ విత్తనంగా విభజించారు. వ్యవసాయశాఖ పర్యవేక్షణ క్రింద సాసుదారుల భూములలోని విత్తనక్షేత్రాలలో ఆ విత్తనాన్ని రెండుదశలుగా భాగించారు. అవి ప్రాథమిక స్థితి యదశలు, ద్వితీయ క్షేత్రాలలో ఉత్పత్తిచేయబడ్డ విత్తనాన్ను చివరకు రైతులందరికి అధికసంఖ్యలో పంచిపెట్టారు. సాగుదారుల భూములలో విత్తనక్షేత్రాలను ఆధికంగా విభాగించడం మూలంగా విత్తనం యొక్క స్వచ్ఛత కోరినరీతిలో రాదని తేలుతోంది. కనుక భారత ప్రభుత్వం విత్తన విభాగపథకాన్ని అమలు చేయుటకు నిశ్చయించింది. ఇందులో ప్రభుత్వక్షేత్రాలలో మూలవిత్తనాన్ని ఉత్పత్తిచేసి ఒక్క ప్రాథమికదశలోనే వ్యవసాయదారుల భూములలో విభాగించడం జరుగుతుంది. స్వచ్ఛమైనరకాలను వ్యవసాయదారులకు పంచి పెడతారు.

ఉత్తమవిత్తనాల తయారీకి కృషి

పైన తెలిపినదానికి అనుగుణంగా రాష్ట్రప్రభుత్వంతో సంప్రదించి కేంద్రమొక పథకాన్ని తయారు చేసింది. ఇందులో 445 జాతీయ విస్తరణకేంద్రాలకు 25 ఎకరాల చొప్పున విత్తనక్షేత్రాల్ని ఏర్పాటుచేసి మూలవిత్తనాన్ని చాలినంత ఉత్పత్తిచేస్తారు. దీనిని వివిధ పంటల క్రిందవున్న భూములను నీటిలో లభిస్తే దృష్ట్యా ప్రాథమిక విత్తనంగా విభాగిస్తారు. వీటిని దృష్టిలో పెట్టుకుని ఆంధ్రప్రదేశ్‌లో 440 విత్తనక్షేత్రాల్ని ఏర్పాటుచేశారు. ఎకరానికి రూ 500 చొప్పున భూములను స్వాధీనపరచుకు నేందుకు మొట్టమొదట భారత ప్రభుత్వం ఆర్థిక సహాయంచేసింది. ఇది 75 శాతం సబ్సిడీ రూపంలోయిచ్చారు. రాష్ట్రప్రభుత్వాలకు మరొక 5 శాతం ఋణ సహాయంగా అందజేశారు. పైన తెలిపిన వెలతో ప్రైవేటు భూములను స్వాధీనపరచుకోవటం కష్టసాధ్యమైంది. కనుక ఆ భూములను మొదటి రెండు సంవత్సరాలు కౌలుకు తీసుకోవటం రాష్ట్రప్రభుత్వానికి తప్పని సరైంది. ఒక్కొక్కటి 25 ఎకరముల చొప్పున క్షేత్రాల ఏర్పాటుకు మంచి భూములను సంపాదించటం చాలా కష్టమైన పనియని అనుభవద్వారా తెలుస్తోంది. కిరాయి లేక కౌలుగ కూలీలతోను పశువులతోను వ్యవసాయం చేయటంకూడా ఖర్చుతో కూడుకొని, అటువంటి క్షేత్రాలు విజయవంతంగా నడపడానికి ఆటంకంగా వుంటవి.

అంతేకాకుండా, తగినంతమంది సాంకేతికజ్ఞుల లేకపోవటం మూలాన, ఈ చిన్నతరహా క్షేత్రాలను సమర్థులు కానివారి చేతుల్లో వుంచవలసివస్తోంది. పైచెప్పిన విషయాల దృష్ట్యా మొదటి దశలలో విత్తన క్షేత్రాల్ని స్వయం సహాయక మార్గాలలో నడపడం చాలా కష్టతరంగా వున్నది.

డాక్టర్ రెడ్డి యింకా యిలా అన్నారు: ఈ కష్టాలనుంచి తప్పించుకునేందుకు, విత్తనక్షేత్రాల్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు, ప్రభుత్వ భూములలో పెద్దతరహావి తనక్షేత్రాల్ని ప్రారంభించేందుకు వ్యవసాయశాఖ ప్రయత్నిస్తోంది. ఇవి సమీపంలోనైన నిర్వహణలోవుండి, అధికోత్పత్తి జరిగేందుకు అవకాశాలు వున్నాయి. ఈ క్షేత్రాల నిర్మాణ పథకం ప్రకారం 445 బ్లాకులలో 8115 ఎకరముల ప్రాంతాన్ని విత్తనక్షేత్రాలక్రింద ఉపయోగిస్తారు. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో వ్యవసాయశాఖ కృషిపొల్ల ఇంతవరకు 2,526 ఎకరాల భూమిని 16 పెద్దతరహా విత్తనక్షేత్రాలను నిర్మించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోను ప్రభుత్వ భూములను తీసుకు నేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. క్షేత్రాలను నిర్మించటం పైన వివరించినట్లుగా పెద్దతరహా క్షేత్రాలను ప్రభుత్వ భూములలో ఏర్పరచడం సాధ్యం కాకపోతే, మిగిలిన భూమిని తీసుకోవడం జరుగుతుంది. దీనికోసం మానవ ప్రణాళికలో రూ 91 లక్షలు కేటాయించారు. ప్రభుత్వభూములలో నిర్మించబడిన అనేక క్షేత్రాలు ఇప్పటికీ స్వయం సహకారంపై నడుస్తున్నాయి. అందు కొన్నియైన కర్నూలు జిల్లాలోని ఎదురూరు, తూర్పు గోదావరిజిల్లాలోని మూఫవరం క్షేత్రాలు కొంత లాభాలను కూడా చూపించాయి. పై పట్టికల ఆధారంగా, పెద్దక్షేత్రాలను కొన్నింటిని శీఘ్రవంతి మొదర్పాటుకు ఆయాప్రదేశాలకు సమీపులైన సూపరింటెండెంటు లేక ఫారమ్ మేనేజరుని వొకరిని స్థలతణిఖీకి, సక్రమంగా నడిపించేందుకు వేయాలని ఆలోచిస్తున్నారు. ప్రభుత్వభూములలో ఎక్కువక్షేత్రాలను నిర్మించటంతో కౌలుకుతీసుకున్న భూముల సంఖ్యతగ్గి, పూర్తిస్థాయిలో పనప్పటికి కొంతవరకు తగ్గించడానికి వీలుంటుంది.

డాక్టర్ రెడ్డి ఈ క్రిందివిధంగా అన్నారు:

చిన్నతరహా విత్తనక్షేత్రాల నిర్వహణలోని కష్టనష్టాలను వ్యవసాయశాఖవారు గమనించారు. సాధ్యమైనంతవరకు కౌలుకుతీసుకున్న భూములను రద్దుచేసి, వాటిని లాభదాయకమైన మార్గాలలో నడిపించేందుకు ప్రభుత్వ భూములలో పెద్దక్షేత్రాలను నిర్మించడం, వాటిని సంపాదించడం అసాధ్యమైతే ప్రైవేటుభూములను కొనడం, సాంకేతిక నిపుణుల సహాయంతో విత్తనక్షేత్రాలను శీఘ్రవంతంచేయడం, పర్యవేక్షణను సమర్థవంతంగా వుంచడం మొదలైన ప్రయత్నాలు చేయాలి. పై ప్రయత్నాలన్నీ ఇప్పటికే ప్రభుత్వ దృష్టిలోవున్నాయి. అంతేకాకుండా అందులో కొన్ని అమలుచెయ్యడం జరిగింది. తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో విత్తనక్షేత్రాలను ప్రభుత్వానికి నష్టం రాకుండా నిర్వహించడం సాధ్యమవుతుందనే ఆశాభావం కలదు. అధిక వ్యవసాయోత్పత్తి కొఱకు స్వచ్ఛమైన విత్తనాలు అధిక సంఖ్యలో అందుబాటులుతేయనికూడా అనుకుంటున్నాము.

విశాఖ నౌకా నిర్మాణ కేంద్రం

ఈ ఏడు రూ 68,873 లాభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 16: విశాఖ హిందూస్తాన్ నౌకా నిర్మాణ కేంద్రం 1959-60 సంవత్సరంలో రూ 68,873 లాభం కనబరచింది. క్రితం సంవత్సరం రూ 4,764 నష్టం వచ్చింది.

ఈ నౌకానిర్మాణ కేంద్రాన్ని ప్రభుత్వం 1952 లో సిండియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీనుంచి తీసుకున్నారు.

ఈ కేంద్రాన్ని ఈ మధ్య కొందరు జర్నలిస్టుల బృందం వారు దర్శించి జాతీయమయిన ఈ పారిశ్రామిక కేంద్రం గూర్చి సమస్త సమాచారాన్ని తెలుసుకున్నారు.

885 మంది పనివారలకు క్వార్టర్లను కట్టియిచ్చారు. 48 మంది ఉన్నతోద్యోగుల కొరకు కొన్ని ఇళ్లు ఇచ్చారు. ఇక్కడ మొత్తం 5023 ఉద్యోగస్థులున్నారు.

ఇక్కడ షిఫ్టయార్డులో పని చేయించడానికి కొంతమందికి శిక్షణ యిస్తూవున్నారు.

ఇప్పుడు ప్రస్తుతం 165 మంది అభ్యర్థులు శిక్షణను పొందుతున్నారు.

'సిటీబస్సులకోసం ప్రభుత్వోద్యోగుల మొర'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 16: వందమందికి పైగా సచివాలయం, తదితర శాఖోద్యోగులు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి, ఆర్. టి. సి ఛైర్మన్ అయిన శ్రీ ఎమ్. పి. పాయ్‌వద్దకు వెళ్ళి బస్సుల సంఖ్య తక్కువవటం మూలంగా ఆఫీసులకు హాజరవటం కష్టమవుతున్నదని విజ్ఞప్తిచేశారు.

ఈ ఉద్యోగులందరు మలకపేటలో ప్రభుత్వోద్యోగుల కాలనీలో నివసిస్తూ, రోజూ ఆర్. టి. సి బస్సులలో ఆఫీసులకు వస్తున్నారు. ఈ మార్గంలో ఒక్క బస్సుమాత్రం తిరగటంవల్ల ఆఫీసులకు సకాలంలో చేరలేకపోతున్నామని వీరు ఫిర్యాదుచేశారు. కాలనీనుంచి ఆఫీసువరకు బస్సులసలు సరిగా నడపడంలేదని తెలిపారు.

ప్రధాన కార్యదర్శి తగిన చర్య తీసుకుంటామని హామీ యిచ్చారు.

కాంగ్రెసు సభ్యుల సమోదులో గుంటూరు జిల్లా అగ్రస్థానం

హైదరాబాద్, ఫిబ్రవరి 16: ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు సభ్యులను చేర్పించటంలో గుంటూరుజిల్లా ప్రథమస్థానం అలంకరించింది. రాష్ట్ర మొత్తంలో 7 లక్షల కాంగ్రెస్ సభ్యులలోనూ గుంటూరుజిల్లాలో 1½ లక్షలమంది సభ్యులు సమోదయ్యారు. 27 జిల్లాలనుండి సమోదైన మొత్తం సభ్యులలో గుంటూరు సభ్యులు 1/5 వంతు.

కాంగ్రెస్ సభ్యుల సమోదుకు జనవరి 31 ఆఖరు తేదీ. రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం ప్రస్తుతం సభ్యులను జిల్లాలవారీగా, మండలాల వారీగా లెక్క కట్టటంలో నిమగ్నమై ఉంది.

లుమంబా హత్యవిషయమై బెల్జియం 'మొండి కన్నీరు'

ఈదురంతంతో తమకు సంబంధం లేదని భద్రతామండలిలో ప్రతినిధి వివరణ

ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 16: భద్రతామండలి గత రాత్రి కాంగో వ్యవహారాలపై చర్చ జరుపుతున్న సందర్భంలో రాజకీయ విస్ఫోటనాలతో హత్యకు పాల్పడటం తమకు ఏమాత్రం నచ్చదని, లుమంబా హత్యకు విచారిస్తున్నామని బెల్జియం ప్రతినిధి శ్రీ వాల్టర్ లారిడన్ అన్నారు.

ఈ దుస్సంఘటనలతో బెల్జియం ముడిపెట్టి, హంసాయుత చర్యలకు పూనుకోవటం సమంజసం గా లేదని వారు పేర్కొన్నారు. నేడు ప్రజలు కెయిరోలో ప్రతినిధివర్గధవనాన్ని దగ్ధంచేసి సమాలంగా నాశనం చేసిన సందర్భంలో అరబ్ రిపబ్లిక్ సేనలు ఎటువంటి రక్షణ చర్యలకు పూనుకోలేదు. బెల్జియం ప్రతినిధులు వేరే భవనాల్లో తలదాచుకోవాల్సి వచ్చింది. అంతర్జాతీయ ధర్మచట్ట సంరక్షకులైన అరబ్ రిపబ్లిక్ ప్రతినిధులు ఈ హింసాకాండపట్ల తీవ్రస్థాయి ఖరి ఎందుకు అవలంబించారని శ్రీ లారిడన్ ప్రశ్నించారు.

కాంగోలో అమానుషచర్యలకు బెల్జియంపై నిందమోపడం భావ్యం కాదు. శ్రీ లుమంబా వారిసహచరుల హత్యతో బెల్జియం ప్రభుత్వంకు ఎంతమాత్రం సంబంధంలేదు. మానవత్వాన్ని నమ్ముకున్న బెల్జియం రాజకీయ బంధితులపట్ల సముచితంగా ప్రవర్తించవలసిందిగాకటాంగా అధికారులను అభ్యర్థించింది. ఈవిషాద పరిణామాలకు బెల్జియం ప్రభుత్వ విచారిస్తున్నది.

కివూ తదితరప్రాచ్య ప్రాంతాలలో లుమంబాఅనుకూలురు కాంగో ప్రజలను, విదేశీయులను ఘోర హింసాకాండలకు గురిచేయటం పట్ల బెల్జియంప్రభుత్వం మానవ విహీంచి పూరుకోరాదని వారు ఫిల్లడించేశారు.

కివూలో ఒక బెల్జియం అధికారిని ద్వేషపూరితి ప్రజలు అరెస్టుచేసి బాగా దేహముద్దిచేశారు. ఆస్పత్రిలో చేర్పించటానికికూడా వారు అనుమతించలేదు. మరో రాజకీయనాయకుడి కర్కూడ తెరికి, నీటి ప్రవాహంలో పూపిరాడకుండా చేసి చంపారు. ఈ దౌర్జన్యపరులకు అండగా నిలిచినప్పటికి బెల్జియం ప్రభుత్వం ఈ ఘోర చర్యలతో అరబ్ రిపబ్లిక్, రష్యా వైవాదేశాలు సంబంధం కలిగివున్నాయని ఆరోపించలేదు.

ఈ క్లిష్ట పరిస్థితిలో, ఐక్యరాజ్యసమితి తన అసమర్థతను చాటుకోరాదని బెల్జియం ప్రతినిధి, శ్రీ లారిడన్ విన్నవించారు. సమితి సముచితచర్యలు తీసుకోలేని పక్షంలో, కాంగో వ్యవహారాలనుండి విదేశీయులు వైదొలుగుతారని, కాంగో కల్లోల పరిస్థితులు యథావిధిగా కొనసాగుతాయని వారు పేర్కొన్నారు.

ఐక్యరాజ్యసమితిపై వారు గతంలో చేసిన విమర్శ; రష్యా రాయబారి, సమితి శెక్రటరీ జనరల్ పై దాడిచేసిన అవివేక చర్యను సమర్థించటం కాదని వివరించారు.

రాకెట్ శక్తిలో రష్యా ఆధిక్యం

కెన్నెడీ అంగీకారం

వాషింగ్టన్, ఫిబ్రవరి 16: అంతరిక్షానికి రాకెట్లను ప్రయోగించే శక్తియుక్తుల విషయంలో సోవియట్ యూనియన్ అమెరికాను మించియిందనీ ఇంకా కొంత కాలంవరకు బహుశః అటాగే ఉంటుందనీ అధ్యక్షుడు కెనెడీ గతరాత్రి విలేఖరుల సమావేశంలో తెలియజేశారు.

అయినప్పటికీ సైనికంగా ఆత్మరక్షణకు కావలసినంత రాకెట్‌శక్తి అమెరికాకు ఉన్నదనీ అంతరిక్షానికి సంబంధించిన సాంకేతిక విషయాలలో గూడా అమెరికా గొప్ప విజయాలు సాధించి ఉన్నదనీ అధ్యక్షుడు చెప్పారు.

రాష్ట్రపతి బ్రిటన్ దర్శించే సూచన

రాణి ఆహ్వానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: మే 1962లో రాష్ట్రపతి పదవీకాలం పరిసమాప్తి అవుతుంది. ఈలోగా వారు బ్రిటన్ పర్యటన అవకాశం బలవత్తరంగా పొడసూపుతున్నది.

మార్చి 2 న భారతపర్యటన ముగించి అమెరికాకు వెళ్ళిపోయే ముందు ఎలిజబెత్ రాణి, రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్‌ను బ్రిటన్‌కు ఆహ్వానిస్తానని తెలుపుతున్నది. ప్రస్తుత పదవీకాలంలో రాష్ట్రపతి చేయనున్న చివరి పర్యటనలో బ్రిటన్ పర్యటన ఒకటి కావచ్చునని విశ్వసనీయవర్గాలు నేడక్కడ వెల్లడి చేశాయి.

రాష్ట్రపతి ఇంతవరకు రష్యా తదితర ఆసియా రాజ్యాలను సందర్శించి వున్నారు. వారు పర్యటించే మొదటి పశ్చిమదేశం బ్రిటన్ అవుతుంది.

ఈ పర్యటన రెండుదేశాల పరస్పర స్నేహశీలతను పటుతరం చేయటమే కాకుండా, బ్రిటన్‌లో అధికసంఖ్యలో వున్న భారతీయులు, భారతదేశాధినేతను ఆనందోత్సాహాలతో ఆహ్వానించటానికి సదవకాశమిస్తుంది.

ప్రణాళిక పథకాల అమలు: వ్యవసాయశాఖ ముందంజ

జాయింటు డైరెక్టరు రెడ్డి వివరణ

"ఆంధ్ర పత్రిక" ప్రతినిధి

హైదరాబాద్, ఫిబ్రవరి 16: ప్రణాళిక పథకాలను అమలుజరపటంలో వ్యవసాయశాఖ ఈయేడాది ముందుకు పెట్టలంగ నేసిందనీ, దీనినిబట్టి మూడవప్రణాళికా కాలంలో ఇనుమిక్కిలిగా పైనబడే బాధ్యతలను నిర్వర్తించటానికి ఈశాఖ సమాయత్తమై వున్నదని అనవచ్చునని ఈశాఖ జాయింటు డైరెక్టరు డాక్టర్ టి. వి. రెడ్డి అన్నారు.

ఈ సంవత్సరంలో జరిగిన కృషిని ఆయన ఈ విధంగా వివరించారు: ఈ యేడాది వివిధ పథకాలు అమలు జరపటానికి వ్యవసాయ శాఖకు 222.25 లక్షల రూపాయలు కేటాయించారు. గత డిసెంబరు ఆఖరువాటికే 90.34 లక్షల ఖర్చుకు ఏర్పాట్లు జరిగాయి. అక్కడికి అదే ఆర్థికం సంవత్సరం మొదటి తొమ్మిది నెలలో ఖర్చు పనదానికంటే 15.17 లక్షలు ఎక్కువ. క్రితం సంవత్సరం మిగతా మూడు మాసాలలో 89.62 లక్షల ఖర్చు ఐంది. కాబట్టి ఈ యేడు కూడా జనవరినుంచి మార్చి ఆఖరు వరకూ కనీసం అంతయినా ఖర్చు కావలదు. అంటే మొత్తం ఖర్చు 179.96 లక్షలు కావలదన్న మాట. ఇది కాక మరి 54.57 లక్షల రూపాయల ఖర్చు కావటానికి తగ్గ ఏర్పాట్లు జరిగాయి. బుల్‌డోజర్లు, గొట్టపు బావులకు కావలసిన సామగ్రి మొదలైన వాటి కొనుగోళ్ళు వీటిలో ప్రధానమైనవి. అమెరికానుంచి 30 ట్రాక్టర్లు 30.20 లక్షలు పెట్టితెప్పించుతున్నాము. పబ్లిక్ వర్క్స్‌శాఖనుంచి ఈ శాఖకు బదిలిచేయబడిన 'బోరింగు' మరలకుగాను 6.32 లక్షలు ఆశాఖకు జమచేయవలసివుంది. మంచి విత్తనాలపంపిణీకి సబ్సిడీగా 2.66 లక్షలు ఖర్చు రాయవలసివుంది. చీడలు, వ్యాధులు నివారణకు, కొత్తబావుల తవ్వకం, పాతబావుల మరమ్మతు వగైరావాటికి అదనంగా 15.39 లక్షలు ఖర్చుకుతగిన ప్రతిపాదనలు వున్నాయి. ఈ మాసాంతంలోగా పంచాయతీ సమితులకు సహాయంగా 14 లక్షలు ఇవ్వవలసివుంది. ఈ సందర్భంలో ప్రభుత్వ పుత్తరువులు ఈ మధ్యనే వచ్చాయి.

ఈ పరిస్థితులలో ఈ యేడాది ఈ శాఖపెట్టే ఖర్చు దాదాపు 245 లక్షల వరకూ వుండవచ్చు. నిరుటి ఖర్చు 165 లక్షలు మాత్రమె.

బ్రసెల్స్‌వద్ద విమాన ప్రమాదం

73 మంది మృతి

బ్రసెల్స్, ఫిబ్రవరి 15: పాశ్చాత్య విమాన సంస్థకు చెందిన ఒక భారీ బోయింగ్ 707 విమానం నేడు బ్రసెల్స్ విమానాశ్రయం సమీపంలో ఒక పొలంలో కూలిపోగా మొత్తం 61 మంది ప్రయాణీకులు, 11 మంది విమాన సిబ్బందులు మరణించారు. విమానం తాకిడికి పొలంలో పని చేసుకునే ఒక కార్మికుడుకూడ మరణించాడు.

చనిపోయినవారిలో ఎక్కువమంది అమెరికన్లు. ఈ విమానం న్యూయార్కునుంచి వస్తోంది. పొలంలో కూలిపోగానే మంటలు లేచాయి. శవాలను బయటికిలాగే కార్యక్రమం వెంటనే ప్రారంభించారు. అగ్నిమాపక దళం ప్రమాదస్థలానికి పరుగెత్తింది.

మొబుటూ, కసవుబూల గడ్డిబొమ్మలు దగ్ధం

కలకత్తాలోని ఆఫ్రికన్ విద్యార్థుల చర్య: బెల్జియం కార్యాలయంపై దాడి

కలకత్తా, ఫిబ్రవరి 16: "పాట్రిస్ లుమంబా దారుణ హత్యకు" నిరసన తెలుపుతూ నగరంలోని ఆఫ్రికన్ విద్యార్థులు యిక్కడి బెల్జియన్ ప్రతినిధి కార్యాలయంపై నిన్న దాడిచేశారు.

ఈ కార్యాలయం క్రింది అంతస్తులోని మూడు గదులలో గల కుర్చీలు, బల్లలు, కాగితాలను వీరు ధ్వంసం చేశారు. ఆఫ్రికన్ విద్యార్థులు మాతృభాషలో నినాదాలుచేస్తూ, కార్యాలయం ఆవరణలోకి ప్రవేశించి ఉండగా అందులోని ఉద్యోగులు అవతలి గదులలోకిపోయి దాక్కున్నారు.

మేజర్ జనరల్ మొబుటూ, శ్రీ కసవుబూల బొమ్మలతోపాటు ప్రపంచ సామ్రాజ్యవాదాన్ని సూచించే మరొక బొమ్మనుకూడా వీరు తగులబెట్టారు.

ఆ తరువాత వీరు, ఆప్రక్కనే ఉన్న అమెరికా ప్రతినిధి కార్యాలయనిబ్బంది వసతి గృహాల్లోకి జొరబడబోతూఉండే సమయంలో పోలీసులువచ్చి వారిని అటకాయించారు.

ఈ సందర్భంలో పోలీసులు 15 మంది ఆఫ్రికన్ విద్యార్థులను అరెస్టు చేశారు.

విమ్మట వీరిని కోర్టులో హాజరు పరచగా, తమ నాయకుడైన లుమంబా హత్యను గురించి పరితపిస్తున్నట్లు ఆఫ్రికన్ విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ ఓడియమ్‌యోన్‌ఫీ చెప్పారు.

తలా రు 500 కు వ్యక్తిగత బాండ్లు తీసుకొని తిరిగి యిలాంటి కార్యకలాపాలకు దిగమని హామీ తీసుకొన్న మీదట ఛీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు వారిని విడుదలచేశారు.

చైనా పాక్ సరిహద్దు వ్యవహారం పైభారత్ అధిక్షేపణ

ప్రతిపాదన వివరాలకు కరాచీని అడిగి లాభంలేదని శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: తమ ఉభయులకు సంబంధించిన సరిహద్దులను నిర్ణయించటంలో చైనాతో చర్చించటానికి పాకిస్తాన్ చేసిన ప్రతిపాదనను వివరించాలన్న భారత అభ్యర్థనకు పాకిస్తాన్ యింతవరకు సమాధానంపంపలేదని విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

చైనా-పాకిస్తాన్ సరిహద్దు నిర్ణయానికి పాకిస్తాన్ చేసిన అభ్యర్థనకు చైనా సూత్రప్రాయంగా ఆమోదించిందంటూ పాకిస్తాన్ విదేశాంగ మంత్రి జారీచేసిన ప్రకటనను విడిదీకరించవలసినదిగా కరాచీలోని భారత హైకమీషనర్ పాకిస్తాన్ ప్రభుత్వాన్ని కోరి ఉన్నారని శ్రీ నిరంజన్‌సింగ్ ప్రశ్నకు సమాధానంగా శ్రీమతి లక్ష్మీమీనన్ తెలిపారు.

"ఈ విషయమై భారతదేశం, చైనాకు గూడా ఏమేవో వ్రాసి ఉన్నదా" అని శ్రీ జస్వంత్ సింగ్ అడిగారు.

ఈ ప్రశ్నకు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ సమాధానం చెప్పుతూ యీ అంశాన్ని చైనాదృష్టికిగూడా తీసుకొని వెళ్ళటం జరిగిందన్నారు. సభ్యుని వైఖరికి పాకిస్తాన్ ప్రభుత్వ వైఖరికి చాలా తేడా ఉంది. ఈ విషయాన్ని విపులీకరించవలసినదిగా పాకిస్తాన్‌ను కోరటంవల్ల ప్రయోజనంలేదు. దీనికి మనము అధిక్షేపణ తెలుపుతున్నాము. కాశ్మీర్ విషయంలో వారి అభిప్రాయాలకు మన భావాలకు ఎక్కడా పొంతనే లేదు. కాశ్మీర్‌ను గురించి వారు రకరకాలుగా భావిస్తున్నారు" అని ప్రధాని చెప్పారు.

5-వ ప్రణాళికలోని ఎరువుల ఫ్యాక్టరీలు ప్రైవేటురంగంలోనే

ప్రణాళికమంత్రి శ్రీ రంగారెడ్డి సూచన

హైదరాబాదు, ఫిబ్రవరి 15:— తృతీయ పంచవర్ష ప్రణాళికలో స్థాపించటాని కుద్దేశించిన ఎరువుల ఉత్పత్తి కర్మాగారాలు రెండు ప్రైవేటు వ్యాపార రంగంలోనే ప్రారంభిమౌతాయని రాష్ట్ర ప్రణాళికల శాఖామంత్రి శ్రీ పి. రంగారెడ్డి, ఈరాత్రి ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంలో "రాష్ట్రంలో పారిశ్రామిక అభ్యున్నతి" అన్న విషయంపై ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీ రంగారెడ్డి, కొత్త పరిశ్రమలు స్థాపించటానికి, ఉన్నవి విస్తృతం చేయటానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరిస్తూ కొత్తగూడెంలోను, విశాఖపట్నంలోను స్థాపించబోయే ఎరువుల ఫ్యాక్టరీలు రెండూ ప్రయివేటు వ్యాపారరంగంలోనే వుంటాయన్నారు. రాష్ట్రానికి అవసరమైన రసాయనిక ఎరువులలో నూటికి 50% శాతమన్నా తయారుకావటం లేదని, ప్రయివేటు రంగంలో స్థాపించబోయే రెండు ఎరువుల ఫ్యాక్టరీలు రాష్ట్రావసరాలు తీరుస్తాయని ఆశిస్తున్నామని శ్రీ రంగారెడ్డి అన్నారు.

రాష్ట్రంలో తోళ్ళపరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం తృతీయ పంచవర్ష ప్రణాళికలో 1 కోటి రూపాయలదాకా ఇవ్వదలచిందని, ఇందుకోసం ఒక సంఘం ఏర్పాటు చేయదలచిందని శ్రీ రంగారెడ్డి వెల్లడించారు.

పండిత త్రిగోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
మదరాసు-17

ధోవార్డన్ సెంటులు
స్వభావ సిద్ధమైన వాసనగలవి
హావార్డన్ ట్రేడర్సు, మధుర-1.

ఎవరెస్టు
పట్టు యంత్రములు

ఇండియాలో తయారైన మిక్కిలి నాణ్యమైన పట్టుయంత్రములు. విదేశీ యంత్రములకే మాత్రం తీసిపోవు. పని లోను, మన్నికలోను పూర్తిగా వీనిపై ఆధారపడవచ్చును. లభించు ప్రదేశం—
మహమ్మద్ ఇబ్రహీం & కంపెనీ
ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు-2
బెంగుళూరు - హైదరాబాద్



AEI
ఏ ఈ ఐ
పంకాలు మిమ్ములను
చల్లగా ఉంచి
హాయి నిస్తవి

అసిలేటింగ్ 16" టేబిలు పంకాలు—డి. పి. & ఎ. పి. డీలక్స్, సూపర్ డీలక్స్
కెపాసిటరు టైపు

వివరములకు:
అసోసియేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్
(ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్.
హెడ్డాఫీసు: క్రౌన్ హౌస్, 6, మిషన్ రో, కలకత్తా.
బ్రాంచీలు: బొంబాయి, న్యూఢిల్లీ, మద్రాసు, బెంగుళూరు, కోయంబత్తూరు, నాగపూరు.
AEI-25AR TL



రోజుకు 600 టన్నులు ఉత్పత్తిచేసే
మా రెండవ ఫ్యాక్టరీ 1961 జూన్ నెలలో
ఉత్పత్తిని ప్రారంభించగలదని తెలపడానికి సంతసిస్తున్నాము.

1958 మార్చి నెలలో ప్రారంభమైన మొదటి ప్లాంటులో ఉత్పత్తి అయ్యే
మొత్తం 300 టన్నులు నాగార్జునసాగర్ డామునకు సప్లయి చేయబడుచున్నది.

1961 జూన్ నెలనుండి మేము మార్కెట్టులో సిమెంటు సప్లయి చేయగలము.

సర్కారు జిల్లా లన్నిటిలోను స్టాకిస్టులు కావలయును. ప్రస్తుతానికి ప్రతి బ్లాక్ డెవలప్‌మెంట్ కేంద్రంలోను N. E. S. కేంద్రంలోను ఒక్కొక్క స్టాకిస్టును మాత్రమే నియమించదలచాము. పెద్ద పట్టణాలలో ఇద్దరు లేక ముగ్గురు స్టాకిస్టులు నియమించబడవచ్చు.

ఆసక్తిగలవారు, ప్లాంటు మేనేజరు, రామకృష్ణా సిమెంట్సు, మాచర్ల, గుంటూరు జిల్లాకు 1961 ఫిబ్రవరి 28 వ తేదీలోపుగా ఈ క్రింది వివరాలతో దరఖాస్తు చేయగోరుచున్నాము.

1. జిల్లా పేరు. 2. పట్టణం లేక బ్లాకు లేక N. E. S. పేరు. 3. సమీపంలోని రైల్వేస్టేషను దాని దూరం. 4. దరఖాస్తుదారుని పేరు, 5. పర్మనెంటు అడ్రసు. 6. ప్రస్తుత వ్యాపారం, 7. బ్యాంకర్లు (ఎవరైనా వుంటే).

RKC
డి.కె.సి.పి. లిమిటెడ్
రామకృష్ణ సిమెంట్స్, మాచర్ల

సూర్యగ్రహణ పరిశోధనకు సోవియట్ అంతరిక్ష కేంద్రాలు

రాకెట్ ద్వారా పైకి ప్రయోగం

మాస్కో, ఫిబ్రవరి 15:- నేటి సూర్యగ్రహణాన్ని పరిశీలించటానికి సోవియట్ రష్యా భూ ఖగోళ పరిశోధన కేంద్రాలను అంతరిక్షంలోకి ప్రయోగించినట్లు టాస్ వార్తాసంస్థ వెల్లడించింది. ఇలాంటి పరిశోధనా కేంద్రాలను సూర్యగ్రహణ సందర్భంగా సూర్యునిపై పరిశోధనలు జరుపటానికి ప్రయోగించటం ఇదే ప్రథమం.

ఈ అంతరిక్ష కేంద్రాలను రష్యా ఒక రాకెట్ సహాయంతో అంతరిక్షంలోకి ప్రయోగించింది. ఈ ఆటోమాటిక్ కేంద్రాలు అంతరిక్షంలోకి వెళ్ళిన పిదప ఒక ప్రత్యేక విద్యుత్ యాంత్రికపద్ధతి ద్వారా ఆకసంలో నిలచిపోయాయని టాస్ ప్రకటించింది.

సంపూర్ణగ్రహణం గోచరించే ప్రాంతంలో దాదాపు మధ్యాహ్న కాలంలో ఈ పరిశోధనాకేంద్రాలు కిల రాకెట్లు ప్రయోగించబడినట్లు టాస్ వార్తాసంస్థ వెల్లడించింది. రాకెట్ల నుండి ఈ కేంద్రాలు విడుదల అయిన తరువాత ప్రత్యేక విద్యుత్ యాంత్రిక విధానం పనిచేయటం ప్రారంభించింది. ఈ విధానంవల్ల ఈ కేంద్రాన్నీ అంతరిక్షంలో ఉన్నంతకాలమూ చంద్రచ్ఛాయ ప్రాంతంలో నిలచాయి.

ఈ పరిశోధనా కేంద్రాలలోని యంత్రాలు సూర్యవలయంలోనే కాక అంతరిక్షవాతావరణంలో కూడా సూర్యగ్రహణంవల్ల కలిగిన మార్పులను పరిశీలించాయి.

నేటి సూర్యగ్రహణాన్ని అనేక శాస్త్రజ్ఞులు విమానాలనుండీ అనంత ప్రజలు టెలివిజన్ యూరోవిజన్‌ల ద్వారానూ పరిశీలించారు.

1912 తరువాత ఫ్రాన్సులో గోచరించిన సంపూర్ణగ్రహణం ఇది. గ్రీన్విచ్ కాలమానం ప్రకారం 7.32 గంటలకు (భారత కాలమానం ప్రకారం సగలు 1-2 నిమిషాలకు) ఈ గ్రహణం యూరప్‌లోని బోర్డో లో ద్యోతకమైంది. ఆ తరువాత ఇటలీ, యుగోస్లేవియా, బల్గేరియా, బుమేనియా, క్రిమియా, ఉరల్స్‌లలో గ్రహణ మార్గంగా చీకట్లు క్రమ్ముకున్నాయి.

రష్యా శాస్త్రజ్ఞులు టి. యం. 104 జెట్ విమానంలో బయలుదేరి గోర్స్టోవ్ వద్ద గ్రహణాన్ని తిలకించి ఆ తరువాత క్రిమియామీదిగా గ్రహణ సూర్యుని మార్గాన్ని అనుగమించారు. క్రిమియాలో ఇతర ప్రదేశాలకన్నా విస్తృతంగా చీకట్లు అలముకున్నాయి. రష్యాశాస్త్రజ్ఞులు తమ జెట్ విమానంనుండీ భూమిపైనుండి పరిశోధన చేయటానికి పట్టిన సమయం కన్నా 80 సెకండ్లుకాలం అధికంగా పరిశోధించగలిగారు.

సంపూర్ణ సూర్యగ్రహణం కనిపించని ప్రాంతాలవారికి ఫ్రాన్సునుండీ యుగోస్లేవియావరకూ ఏర్పాటుచేసిన టెలివిజన్ సంబంధాలద్వారా సంపూర్ణ సూర్యగ్రహణాన్ని పరికించే అవకాశం కలిగింది.

యుగోస్లేవియాలోని యూరోవిజన్ ఛాయాగ్రాహకులు అనేక గోజులు క్రమించి తమ సాధనాలన్నిటినీ ఒక ఉన్నతశిఖరాగ్రానికి చేర్చారు.

మాచ్‌ఖండ్ పై ఇప్పటికి రు 16 కోట్లు పైగా ఖర్చు

1962 ఫిబ్రవరి నాటికి నిర్మాణాలు పూర్తి కాగల సూచన: పరిసరాలలో ఖనిజ సంపద

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 15: మాచ్‌ఖండ్ జలవిద్యుచ్ఛక్తి పథకం తాలూకు కట్టడపు పనులన్నీ 1962 ఫిబ్రవరి నాటికి పూర్తి కాగలవని భావిస్తున్నారు.

ప్రస్తుతం జరుగుతున్న పనులను చూసేందుకుగాను పత్రికా రచయితల బృందం ఒకటి ప్రాజెక్టు స్థలానికి వెళ్ళింది. గత నెలాఖరు వరకు ఈ ప్రాజక్టుకు ఖర్చయిన మొత్తం రు 164589495. పథకానికి నవరించిన ఖర్చు అసలు రు 1977.98 లక్షలు వార్షిక ఖర్చు సుమారు రు 6.34 లక్షలు, నిర్వహణ ఖర్చు రు 55.35 లక్షలు. వడ్డీ ఛార్జీలు రు 64.05 లక్షలు.

గమనించదగిన ఇతర వివరాలు ఇవి: ఇంతవరకు పాధించిన "పీక్‌లోడ్" 98 యం. డబ్ల్యు; 18.26 లక్షల యూనిట్లు. (గోజుకు) ఉత్పత్తి అయిన యూనిట్లసంఖ్య గోజుకు 15 లక్షలు. ఇందులో గరిపిడి ఫ్యాక్టరీ 4 లక్షలు, దాకా వాడుకుంటుంది. వార్షిక ఉత్పత్తి సుమారు 45 కోట్లు యూనిట్లు, ఒక యూనిట్ ఛార్జి 6 న. పై. పుంటుంది.

మాచ్‌ఖండ్ పరిసరాలలో 50-200 మైళ్ల మేర వరకు భూమిలోపలి పొరలలో నిలువయిన ఖనిజాలెన్నో దాగి వున్నవని భూగర్భ సర్వే చేయగా, నేలింది. వీటిల్లో బొగ్గు, ఇనుప ఖనిజం ముఖ్యమైనవి. భారీ పరిశ్రమలు, వ్యవసాయం, పునర్ వ్యవస్థీకరణలో చౌకగా లభించే విద్యుచ్ఛక్తి ప్రముఖ పాత్ర వహిస్తుంది.

ప్రాజక్టుకు సంబంధించిన స్థలసేకరణ, పునరావాసం, పనులు సాగుతున్నాయి. ఒరిస్సా వైపున 200 కుటుంబాలకు, ఆంధ్ర వైపున 218 కుటుంబాలకు, పునరావాసం అవసరం. ఒరిస్సా ప్రభుత్వం మల్కనగిరి తాలూకాలో నిర్ణీత ప్రాంతాలలో వీరికి జీవన సౌకర్యం కలిగించే ఏర్పాటులో వున్నది. రెండు రాష్ట్రాలు తిమునరావాస పథకాలలో గృహవసతి, రహదార్లు, చిన్ననీటివనర్లు, పాఠశాలలు, బావులు, చెరువులు, ఇతర పౌర అవసరాలను చేర్చి వున్నాయి.

ఆంధ్ర పథకంలో సహకార విక్రయశాల, వడీలేని ఋణాలు, సౌకర్యాలున్నాయి.

ఒరిస్సా పథకానికి మొత్తం ఖర్చు రు 16 లక్షలు. ఇందులో రు 5 లక్షలు నిర్వాసితుల భూములకు ఇచ్చే పరిహారం నుంచి రాబట్టవచ్చు, తదితరాది ప్రాజక్టు నిధులనుంచి భరించాలి. ఆంధ్ర పథకానికి రు 82 వేలు అవుతుంది. అయితే ఈ పథకంలో స్థిర నివాసుల నుంచి రాబట్టే ఆలోచన లేదు.

ఎలెక్ట్రిక్, డీసెల్, ఇంజన్ల తయారీ

భారత రైల్వేలు సాధిస్తున్న అభివృద్ధి వివరాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: ప్రయాణికుల, సరుకుల, రవాణా విషయంలో రైల్వేలకు ద్వితీయ ప్రణాళికలో కల్పించబడిన బాధ్యతలను పూర్తిగా నిర్వహించడమైనదని రైల్వేమంత్రి అన్యతులు శ్రీ కర్నాల్‌సింగ్ నేడు విలేకరుల గోష్ఠిలో చెప్పారు. ఇంకా ఇలా అన్నారు:

"ఇంజనీరింగు, ఉత్పత్తి, రంగాలలో భారత రైల్వేలు చెప్పదగిన అభివృద్ధిని సాధించాయి. రైల్వేల పాలనలో మనవి ఇతర దేశానికి దేనికీ తీసిపోవు. అన్ని ఆధునిక విధానాలను తెలుసుకుంటూనే వున్నాం."

"కొన్ని పశ్చిమాసియా దేశాలలో రైలుమార్గాల నిర్మాణం కూడా మన రైల్వేలు స్వీకరించనున్నాయి. దీన్ని గురించిన వివరాలు చర్చకై మన బృందాలు అప్పుడే విదేశాలకు వెళ్ళాయి."

"ఈనాడు మనం ఇంజన్లు, పెట్టెలు, రైలుదీపాలు, అన్నీ తయారుచేసుకోగలుగుతున్నాం. పైగా విదేశాలలో ఎవరయినా మన సరుకు కొంటారేమోనని కూడా ఎదురుచూస్తున్నాం."

"వాగన్లు, డీసెల్, ఇంజను తయారీ పథకాలు తయారవుతున్నాయి. చిత్తరంజన్‌లో రైలు పనివారు ఒక్క ఇంజనేగాక, ఉక్కులో దేనినయినా తయారుచేసే ధైర్యంతో వున్నారు. ప్రపంచంలోకల్లా మనమే అతి చక్కగా బండెనలు నిర్మిస్తున్నామని అనుకుంటాను.

లావోస్ సమావేశం: చైనా వైఖరి వివరణ

హాంగ్ కాంగ్, ఫిబ్రవరి 15:— లావోస్ విషయంలో తిరిగి అంతర్జాతీయ సంఘాన్ని పిలవాలన్న సూచనకు తాను వ్యతిరేకికానని చైనా కంబోడియాకు తెలిపింది. ఈ విషయం చైనా ప్రధాని చే కంబోడియా ప్రధాని సిహోనుక్‌కు వ్రాసినలేఖలో పేర్కొన్నారు. అయితే ఇందుకు సంబంధించిన దేశాల సమావేశం ఒకటి ముందుగా జరగాలని సూచించారు.

లావోస్‌పై 14 రాజ్యాల చర్చలు జరగాలని కంబోడియా చేసిన సూచనను రష్యా బలపరుస్తున్నది.

చిన్న పరిశ్రమలు: శ్రీమతి సుచేత ప్రశంస

హైదరాబాదు, ఫిబ్రవరి 15: ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా మంత్రిణి శ్రీమతి సుచేతా కృపలాని, ఆంధ్ర చిన్నపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ హైదరాబాదు చేనేత పారిశ్రామికుల సహకార సంఘంవారి సమూహ నిర్మాణకేంద్రం చూశారు.

తరువాత హీమ్రూ, బీడీ, సమిష్టి సౌకర్య కేంద్రాలను సందర్శించారు. వాణిజ్య పరిశ్రమలశాఖ జాయింటు డైరెక్టరు శ్రీ ఆర్. వి. రావు, చేతివృత్తుల డిప్యూటీ డైరెక్టరు శ్రీ కె. సి. అప్పారావు, బీడీ పరిశ్రమవలన 60 మంది కార్మికులకు ఎలా జీవనోపాధి కలుగుతున్నదీ వివరించారు. హీమ్రూ పరిశ్రమలో 100 మంది ఉన్నట్లు తెలిపారు. రెండింటి వార్షిక ఉత్పత్తి రు 1½ లక్షలకు అందుకుంది.

శ్రీమతి కృపలాని నిర్మల్ పరిశ్రమను ప్రభుత్వ కుటీర పరిశ్రమ, వస్తువిక్రయశాలను, యు. పి. చేతివస్తువుల ప్రదర్శనశాలను కూడా చూశారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad. Phone: Madras: 2544 & 21747 Hyderabad: 5703